ప్రజా

# రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 01 సంచిక -362 పేజీలు - 08 వెల - 06/- మంగళవారం 8 ఏప్రిల్ 2025



## సామాన్యులకు షాక్....

భారీగా గ్యాస్ ధరల పెంపు!

**వంట గ్యాస్ సిలిండర్‌పై రూ. 50 పెంచిన కేంద్రం**

**ఈ మేరకు కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరి ప్రకటన**

**ఉజ్వల పథక లబ్దిదారులు, జనరల్ కేటగిరీ ఇద్దరికీ ఈ ధరలు వర్తింపు**

**న్యూఢిల్లీఏప్రిల్ 0 7 (రిపబ్లిక్ న్యూస్)** పెట్రోల ధరలతో పాటు, గ్యాస్ ధరలు భగ్గుమన్నాయి. సార్వత్రిక ఎన్నికలు ముగిసాక మరోమారు కేంద్రం వాతలు పెట్టింది. ధరలతో మరోమారు సామాన్యులపై తీవ్ర ప్రభావం పడనుంది. ఇప్పటికే పెరిగిన ధరలతో కుదేలవుతున్న సగటు జీవిపై ధరలమోత పడనుంది. వంట గ్యాస్‌పై ఒక్కో సిలండర్‌పై రూ.50 పెంచింది. ఈ మేరకు పెట్రోలియం శాఖ మంత్రి హరిదీప్ సింగ్ పూరీ సోమవారం న్యూఢిల్లీలో వెల్లడించారు. ఈ పెంపు ధర ఉజ్వల్ యోజన పథకం ద్వారా సిలండర్ పొందుతున్న లబ్దిదారులకు సైతం వర్తిస్తుందని స్పష్టం చేశారు. దీంతో 14.2 కేజీ ఎల్పీజీ సిలండర్ ధర ప్రస్తుతం రూ. 803 ఉంటే.. ఇకపై దీని ధర రూ. 853 అవుతుందని తెలిపారు. అలాగే ఉజ్వల్ యోజన పథకం కింద అందుకొంటున్న సిలండర్ ధర రూ. 503 నుంచి రూ. 553కు పెరిగిందని వివరించారు.మిగతాది 2లో...

# అమరావతిలో మెగా హెల్త్ హబ్

## 200 ఎకరాల్లో ఏర్పాటుకు యత్నం





**ప్రతి నియోజకవర్గంలో వందపడకల ఆస్పత్రి**

**ప్రజల హెల్త్ వివరాలతో డిజిటల్ కార్డులు**

**జూన్ 15నకుప్పంలో ప్రారంభం**

**హెల్త్‌పై సిఎం చంద్రబాబు వివరణ**

అమరావతిఏప్రిల్ 0 7 (రిపబ్లిక్ న్యూస్) : అమరావతిలో మెగా హెల్త్ హబ్ ఏర్పాటు చేయబోతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. రాజధాని అవసరాలతో పాటు,రాష్ట్ర వ్యాప్తంగా ఆస్పత్రులు నిర్మాణాలకు ప్రాధాన్యం ఇస్తామని అన్నారు. త్వరలోనే ఏపీ వ్యాప్తంగా ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులు రూపొందిస్తాం.. ప్రస్తుతం పైలట్‌గా డిజిటల్ హెల్త్ నర్వ్ సెంటర్ ను కుప్పంలో చేశాం.. త్వరలో చిత్తూరు జిల్లాలో చేయబోతున్నాం.. ఆ తర్వాత రాష్ట్ర



వ్యాప్తంగా డిజిటల్ హెల్త్ రికార్డ్స్ తయారు చేస్తాం.. త్వరలో పిల్లల హెల్త్ రికార్డు లను కూడా డిజిటల్ లాకర్ లో పెడతాం.. ఏపీలో అందరికీ ఐడీ కార్డులు జారీ చేస్తామని స్పష్టం చేశారు. సోమవారం మీడియాతో సీఎం మాట్లాడుతూ.. ఏపీలో వైద్యం, ఆరోగ్యంపై చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అలాగే ఏపీలో పెరిగిన వైద్య ఖర్చులు, వివిధ వ్యాధుల వివరాలు వెల్లడించారు.

మిగతా 2లో

## యువతకు ఉద్యోగాలుఇవ్వండి



2లో

**: రాహుల్ గాంధీ**

**ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో బీహార్‌లో ర్యాలీ**

**బీహార్ యువతకు ఉద్యోగాలు ఎందుకివ్వలేదని రాహుల్ గాంధీ నిలదీత**

**తమ భవితవ్యాన్ని తాము రాసుకోవడానికి బీహార్ యువత సిద్ధంగా ఉందన్న రాహుల్**






2లో

## అడవి తల్లి బాటతో గిరిజన గ్రామాలకు మహర్దశ

**అల్లూరి జిల్లా లో గిరిజనాభివృద్ధికి శ్రీకారం చుట్టిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

అల్లూరి సీతారామరాజు జిల్లా దుంబ్రిగుడలో 'అడవితల్లి బాట' కార్యక్రమానికి పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారు. పలు ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి పవన్ శంకుస్థాపన చేశారు.

**రూ. 2.12 కోట్ల అంచనా వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన**

**పెదపాడులో గిరిజనులతో ముఖాముఖి**

**ఆరు నెలల్లో 12 అభివృద్ధి కార్యక్రమాల పూర్తికి హామీ**

## మిథున్ రెడ్డికి సుప్రీంలో ఊరట

**తదుపరి విచారణ వరకు అరెస్ట్ చేయవద్దు -పోలీసులకు సుప్రీం ఆదేశాలు**



న్యూఢిల్లీ,ఏప్రిల్ 0 7 (రిపబ్లిక్ న్యూస్)

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట దక్కింది.. మిథున్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ కేసులో ఏపీ పోలీసులకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణ వరకు మిథున్‌రెడ్డిని అరెస్ట్ చేయవద్దని ఆదేశాలు ఇచ్చింది.. మధ్యంతర రక్షణ కల్పిస్తూ సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది..మిగతాది 2లో...

## 'పానికన్' గా ఉండొద్దు

**: ట్రంప్ ఆసక్తికర ట్వీట్**

**ప్రపంచ దేశాలపై వాణిజ్య సుంకాలు పెంచిన ట్రంప్**

**సొంత దేశంలోనే తీవ్రస్థాయిలో నిరసనలు**

**అమెరికన్లకు హితవు పలుకుతూ ట్వీట్**



2లో

## ఆక్వా రంగం సంక్షోభంలో ఉంటే చంద్రబాబు నిద్రపోతున్నారా

**జగన్ ఆగ్రహం**

**ఊరికే లేఖ రాసి చేతులు దులుపుకోవడం కాదు:**

**చంద్రబాబుపై జగన్ విమర్శలు**

**ట్రంప్ టారిఫ్ వార్**

**ఏపీలో ఆక్వా రంగం దెబ్బతింటోందంటూ కేంద్రానికి చంద్రబాబు లేఖ**

అమరావతిఏప్రిల్ 0 7 (రిపబ్లిక్ న్యూస్) ఆక్వారంగం తీవ్ర సంక్షోభంలో ఉంటే నిద్రపోతున్నారా? అంటూ సీఎం చంద్రబాబుపై వైసీపీ అధినేత జగన్



తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అమెరికా టారిఫ్‌ల దెబ్బ ఒకటైతే, ఆపేరు చెప్పి మీ పార్టీకి చెందిన వ్యాపారులంతా సిండికేట్ అయి రైతులను దోచుకుతింటుంటే ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారు? అని మండిపడ్డారు.

మిగతా 2లో

## హెచ్‌సియూ విద్యార్థులపై కేసుల ఉపసంహరణ

**ఫేక్ వీడియోలతో దుష్ప్రచారం**

**కంచెగచ్చిబౌలి భూములపై హైకోర్టులో పిటిషన్**

**పోలీసులను ఆదేశించిన డిప్యూటి సిఎం భట్టి**

**టీచర్స్ అసోసియేష్, సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో మంత్రుల భేటీ**

హైదరాబాద్, ఏప్రిల్ 0 7 (రిపబ్లిక్ న్యూస్)

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కృత్రిమమేధ సాయంతో



నకిలీ వీడియోలు సృష్టించి ప్రచారం చేశారని పిటిషన్‌లో పేర్కొంది. ప్రభుత్వం తరఫున సుప్రీంకోర్టు న్యాయవాది మేనక గురుస్వామి వాదనలు వినిపించారు.

మిగతా 2లో

# సామాన్యులకు షాక్...

## భారీగా గ్యాస్ ధరల పెంపు!

(మొదటి పేజీ తరువాయి)

: పెట్రోల ధరలతో పాటు, గ్యాస్ ధరలు భగ్గుమన్నాయి. సార్వత్రిక ఎన్నికలు ముగిసాక మరోమారు కేంద్రం వాతలు పెట్టింది. ధరలతో మరోమారు సామాన్యులపై తీవ్ర ప్రభావం పడనుంది. ఇప్పటికే పెరిగిన ధరలతో కుదేలవుతున్న సగటు జీవిపై ధరలమోత పడనుంది. వంట గ్యాస్‌పై ఒక్కో సిలండర్‌పై రూ.50 పెంచింది. ఈ మేరకు పెట్రోలియం శాఖ మంత్రి హరిదీప్ సింగ్ పూరీ సోమవారం న్యూఢిల్లీలో వెల్లడించారు. ఈ పెంపు ధర ఉజ్వల్ యోజన పథకం ద్వారా సిలండర్ పొందుతున్న లబ్ధిదారులకు సైతం వర్తిస్తుందని స్పష్టం చేశారు. దీంతో 14.2 కేజీ ఎల్పీజీ సిలండర్ ధర ప్రస్తుతం రూ. 803 ఉంటే.. ఇకపై దీని ధర రూ. 853 అవుతుందని తెలిపారు. అలాగే ఉజ్వల్ యోజన పథకం కింద అందుకొంటున్న సిలండర్ ధర రూ. 503 నుంచి రూ. 553కు పెరిగిందని వివరించారు. ఇక ప్రతి 15 రోజులకు లేదా ఒక నెలకు.. ఈ ధరలపై సమీక్షిస్తామన్నారు. 2024, ఆగస్ట్ నుంచి ఇప్పటి వరకు 14.2 కిలోల సిలిండర్ ధరలు పెంచలేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇక పెట్రోల్, డీజిల్ ధరలను సైతం కేంద్రం పెంచుతూ నిర్ణయం తీసుకుంది. లీటర్‌కు ఏకంగా రూ. 2 మేర పెంచింది. ఈ ధరలు సోమవారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. అయితే పెరిగిన ఈ పెట్రోల్, డీజిల్ ధరలు.. వాహనదారులపై పడవని కేంద్రం స్పష్టంగా పేర్కొంది. ఆ యా ధరలు ఆయిల్ కంపెనీలపై పడుతోందని వివరించింది. కేంద్రం పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని ఒక్కొక్కటి రూ. 2 చొప్పున పెంచుతున్నట్లు ప్రకటించింది. దీనికి సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నిర్ణయం భారతదేశంలోని ప్రధాన చమురు మార్కెటింగ్ కంపెనీల షేర్ ధరలలో గణనీయమైన తగ్గుదలకు దారితీసింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ , భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ,హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ , దేశవ్యాప్తంగా పెట్రోలియం ఉత్పత్తుల రిటైల్ మార్కెటింగ్, పంపిణీకి ప్రధాన భూమిక వహిస్తాయి. ఈ ప్రకటన తర్వాత, ఆయా ఆయిల్ కంపెనీల స్టాక్ ధరలు భారీగా తగ్గాయి. పెట్రోల్‌పై సుంకాన్ని లీటరుకు రూ. 13 కు పెంచుతామని, డీజిల్‌పై లీటరుకు రూ. 10 కు పెంచుతామని ప్రభుత్వం ప్రకటించింది. పెరుగుదల లాభదాయకతపై ప్రభావం చూపుతుందని పెట్టు-బడిదారులు భావిస్తున్నారు. ఎందుకంటే అధిక సుంకాలు సాధారణంగా వినియోగదారుల ఖర్చులను పెంచుతాయి. అదే సమయంలో డిమాండ్‌ను తగ్గించే అవకాశం ఉంది. ఈ చర్య స్టాక్ మార్కెట్‌లో మరింత అస్థిరతకు దారితీస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా పెట్రోలియం రంగంలో ప్రత్యక్షంగా పాల్గొన్న కంపెనీలకు. సుంకం పెంపు అంటే వినియోగదారులకు అధిక ఖర్చులు, ఇది ఇంధన డిమాండ్ తగ్గడానికి దారితీస్తుంది. ఇది ఇఈర, ఐఈర మరియు ఒక్షఈ వంటి చమురు మార్కెటింగ్ కంపెనీల లాభదాయకతను ప్రభావితం చేస్తుంది. అందుకనే ఆయా కంపెనీల షేర్ ధరలు పడిపోయాయి.

# యువతకు ఉద్యోగాలుఇవ్వండి

ఏప్రిల్ 0 7 (రిపబ్లిక్ న్యూస్):



బీహార్ ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు పారిపోవద్దని, యువతకు ఉద్యోగాలు కల్పించాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. బీహార్‌లోని బెగుసరాయ్‌లో ఎన్ఎస్‌యూఐ నేషనల్ ఇన్‌ఛార్జ్ కన్హయ్య కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది.ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, బీహార్ యువతకు రాష్ట్రంలోనే ఉద్యోగాలు ఎందుకు కల్పించలేకపోతున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మి ప్రజలు మోసపోవద్దని కోరారు. తమ భవితవ్యాన్ని తాము తీర్చిదిద్దుకోవడానికి బీహార్ యువత సంసిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ సంవత్సరం చివరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఇటీవల రాష్ట్రంలోని 40 సంస్థాగత జిల్లాలకు కొత్త అధ్యక్షులను నియమించింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ వ్యూహాలను రూపొందిస్తోంది.

# అమరావతిలో మెగా హెల్త్ హబ్

(మొదటి పేజీ తరువాయి)

అమరావతిలో మెగా గ్లోబల్ మెడిసిటీ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నామని.. మొత్తం 200 ఎకరాలు ఇందుకు అవసరం అవుతాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇది ఏర్పాటు చేస్తుందన్నారు. అమరావతిలోని హెల్త్ సిటీలో ఏర్పాటు చేస్తామన్నారు. అతి త్వరలో దీనిపైన నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి వెల్లడించారు. ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రులు ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. 19,264 కోట్లు- వైద్యారోగ్యశాఖలో ఖర్చు చేస్తున్నామని.. ఆశించిన ఫలితాలు మాత్రం రావడంలేదన్నారు. ఆసుపత్రుల్లో రూమ్ ఛార్జీలు ఎక్కువ అవుతున్నాయని.. అందుకే ఓ వినూత్నమైన ప్రయోగం చేస్తున్నామని చెప్పారు. అన్ని నియోజకవర్గాల్లో 100 - 300 పడకల ఆస్పత్రుల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. కోనసీమ, కాకినాడ, ఎన్టీఆర్ జిల్లాల్లో గుండె సంబంధిత ఇబ్బందులు ఎక్కువయ్యాయన్నారు. గుంటూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో డయాబెటీ-స్ ఎక్కువగా ఉందన్నారు. ప్రకాశం, కర్నూలు అనంతపురంలో రెస్పిరేటరి సంబంధిత వ్యాధులు వ్యాప్తి జరుగుతోందని సీఎం అన్నారు. ఎస్సీడీ సర్వే 2.0 జరిగిందని.. ఇప్పుడు 3.0 జరుగుతోందన్నారు. ఐదేళ్లలో ఆసుపత్రులకు వచ్చిన డేటా ఆధారంగా ఏ జిల్లాల్లో ఏ వ్యాధి ఎక్కువ అనే లిస్ట్ సిద్ధం చేశామన్నారు.8 లక్షల మంది బీపీ, షుగర్ బాధితులు చికిత్స తీసుకోవడం లేదన్నారు. షుగర్ వ్యాధి స్త్రీలు, పురుషులకు సమానంగా వస్తోందని తెలిపారు. ఆహారపు అలవాట్ల వల్లే షుగర్ ఎక్కువగా వస్తోందన్నారు. ఆడవాళ్లలో గుండె సబంధిత వ్యాధులు తక్కువ వస్తున్నాయని తెలిపారు. క్యాన్సర్ విషయంలో ఆడవాళ్లు ఎక్కువగా బాధపడుతున్నారన్నారు. బ్రెస్ట్ క్యాన్సర్‌తో ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారన్నారు. లివర్ సంబంధిత వ్యాధులు మగవారికి ఎక్కువగా వస్తున్నాయని.. దీనికి కారణం లిక్కర్ అని అన్నారు. న్యూరలాజికల్ ఇష్యూలు మిడిల్ ఏజ్‌లో ఎక్కువ వస్తున్నాయని చెప్పారు. మగవారికి హైపర్ టెన్షన్ తక్కువ అని.. ఆడవాళ్లకు ఎక్కువన్నారు. మహిళలు ఎక్కువ స్ట్రెస్ తీసుకుంటు-న్నార అన్నారు. ఎక్కడ రైస్ ఎక్కువ తింటారో అక్కడ డయాబెటిక్ ఉందన్నారు. వెనుకబడిన జిల్లాల్లో డయాబెటిక్ తక్కువగా ఉందని తెలిపారు. ఏపీలో మన్యం జిల్లాలో వ్యాధులు తక్కువగా ఉన్నాయని.. మంచి వాతావరణం, సాంప్రదాయ ఆహారం అందుకు కారణమని చెప్పుకొచ్చారు. టాప్ టెన్ డిసీజెస్ కంట్రోల్‌కు ప్రపంచం ఏం చేస్తుందో చూశామన్నారు. ఇటీవలే ఏఐతో కూడిన న్యూట్రిషనల్ యాప్ తయారు చేశామని.. యాప్‌కు స్కోచ్ అవార్డు కూడా వచ్చిందని తెలిపారు. ఇప్పటి వరకు 4 లక్షల మంది డౌన్‌లోడ్ చేసుకుని వినియోగిస్తున్నారన్నారు. పొగాకు, ఆల్కహాల్, డ్రగ్స్ దూరంగా ఉంటే మంచిదన్నారు. మిల్లెట్స్, బ్రౌన్ రైస్ ఎక్కువగా అలవాటు చేసుకోవాలని తెలిపారు. పంజాబ్ క్యాన్సర్ క్యాపిటల్ అయిందని.. దీని కౌంటర్ కోసం నేచురల్ ఫార్మింగ్ చేస్తున్నామన్నారు. ఫుడ్ యాజ్ ఏ మెడిసిన్.. కిచెన్ యాజ్ ఏ ఫార్మసీ అని.. దీని వల్ల ప్రభుత్వ బడ్జెట్ కూడా తగ్గుతుందన్నారు. స్కూల్ ఎడ్యుకేషన్ నుంచే పిల్లలకు ఫుడ్ హ్యాబిట్స్‌పై అవగాహన కల్పించాలని సూచించారు. కుప్పంలో డిజిటల్ నర్వ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. మానిటరింగ్, అలెర్ట్‌లు ఎప్పటికప్పుడు ఇచ్చేలా ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు.అత్యవసర పరిస్థితుల్లో మొబైల్ వాహనం ఇళ్ల వద్దకే వెళ్లి వైద్య పరీక్షలు చేస్తుందన్నారు సీఎం చంద్రబాబు.. మొత్తం 27 పరీక్షలు మొబైల్ వ్యాన్ ద్వారా నిర్వహించేందుకు ఇప్పటికే కార్యాచరణ సిద్ధం చేశాం.. ఈ వ్యవస్థల రూపకల్పనకు టాటా సంస్థతో పాటు-, బిల్ గేట్స్ ఫౌండేషన్, ఏపీ మెడ్ టెక్ పార్క్ సహకరిస్తాయన్నారు. రాష్ట్రంలో ప్రభావితం చేస్తున్న 10 ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక అధికారులను నియమిస్తాం.. క్యాన్సర్ కు ఇప్పటికే డాక్టర్ నోరి దత్తాత్రేయుడు ను నియమించాం.. హెల్తీ వెల్దీ హ్యాపీ ఏపి మా ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకున్నాం.. అన్నారు.

# ఆక్వా రంగం సంక్షోభంలో ఉంటే చంద్రబాబు నిద్రపోతున్నారా

(మొదటి పేజీ తరువాయి)

ట్రంప్ టారిఫ్ ల ప్రభావం ఆక్వా రంగంపై పడుతోందని, కేంద్రం చర్యలు తీసుకోవాలంటూ సీఎం చంద్రబాబు కేంద్రానికి లేఖ రాయడంపై జగన్ స్పందించారు.రోజు రోజుకూ ధరలు పతనం అవుతున్నా ప్రభుత్వం ఎందుకు జోక్యం చేసుకోవడం లేదు? ప్రభుత్వ స్థాయిలో ఒక రివ్యూ చేసి, గట్టి చర్యలు ఎందుకు తీసుకోవడంలేదు? రైతులంతా గగ్గోలు పెడితే, మీడియా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిలదీస్తే కేంద్రానికి ఒక లేఖ రాసి చేతులు దులుపుకోవడం ఎంతవరకు సమంజసం? అని జగన్ నిలదీశారు. ఇక ప్రభుత్వం ఉండీ ఏం లాభం? అని విమర్శనాస్త్రాలు సంధించారు.“100 కౌంట్ రొయ్యల ధర అకస్మాత్తుగా రూ.280 నుంచి దాదాపు రూ.200- 210కి పడిపోయింది. ఈ ధరలు ఇంకా తగ్గుతున్నా, క్రాప్ హాలిడే తప్ప వేరే మార్గం లేదని రైతులు కన్నీళ్లు పెడుతున్నా ఈ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు? ఎగుమతుల్లోనూ, అలాగే విదేశీ మారకద్రవ్యాన్ని ఆర్జించడంలోనూ రాష్ట్ర ఆక్వారంగం దేశంలోనే నంబర్ వన్. అలాంటి రంగాన్ని మరింతగా ఆదుకోవడానికి ఆక్వా కల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీని మా హయాంలో ఏర్పాటు చేశాం. ఆక్వా సీడ్, ఫీడ్ ధరలను నియంత్రించడంతోపాటు నాణ్యత పాటించేలా ప్రత్యేక చట్టాలు తీసుకువచ్చాం. సిండికేట్‌గా మారి దోపిడీచేసే విధానాలకు చెక్ పెడుతూ రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా రొయ్యలకు ధరలు నిర్ణయించాం. కోవిడ్ సమయంలో దాదాపు ఐదేళ్ల క్రితం 100 కౌంట్‌కు, ఆ రోజుల్లో కనీస ధరగా రూ.210లు నిర్ణయించి రైతులకు బాసటగా నిలిచాం. మూడుసార్లు ఫీడ్ ధరలు తగ్గించాం. ఇప్పుడు ఫిష్ ఆయిల్, సోయాబీన్ సహా ముడిసరుకుల దిగుమతులపై సుంకం దాదాపు 15% నుంచి 5% తగ్గినా ఈ కూటమి ప్రభుత్వంలో ఫీడ్ ధరలు ఒక్కపైసా కూడా తగ్గలేదు.గతంలో చంద్రబాబు హయాంలో ఆక్వాజోన్ పరిధిలో కేవలం 80-90 వేల ఎకరాలు ఉంటే, మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ జోన్ పరిధిలోకి 4.22 లక్షల ఎకరాలు తీసుకువచ్చాం. ఆక్వా రంగంలో మొత్తం 64 వేల విద్యుత్ కనెక్షన్లు ఉంటే అందులో జోన్ పరిధిలో ఉన్న 54 వేల కనెక్షన్లకు రూ.1.50కే యూనిట్ కరెంటు అందించాం. దీనికోసం రూ.3,640 కోట్లు సబ్సిడీ కింద ఖర్చుచేశాం. ఆక్వాజోన్స్‌లో ఉన్న ఆర్బీకేల్లో ఫిషరీస్ గ్రాడ్యుయేట్లను ఆక్వా అసిస్టెంట్లుగా నియమించి రైతుకు చేదోడుగా నిలిచి, ఎప్పుడు సమస్య వచ్చినా వెంటనే స్పందించి పరిష్కారం చూపించాం. అమెరికా టారిఫ్‌ల పేరుతో రైతుల్ని దోచుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోండి. ఈ టారిఫ్‌లు అన్నవి కేవలం మన దేశానికి మాత్రమే పరిమితమైనవి కావు, ఇక ముందుకూడా ఇవి కొనసాగుతాయి. ఊరికే ఒక లేఖ రాసి చేతులు దులుపుకోవడం కాదు” అంటూ జగన్ తీవ్రస్థాయిలో స్పందించారు.

# అడవి తల్లి బాటతో గిరిజన గ్రామాలకు మహర్ధశ

డుంబ్రిగూడ ఏప్రిల్ 0 7 (రిపబ్లిక్ న్యూస్):

గత ప్రభుత్వం గిరిజన గ్రామాలను, గూడాను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని డిప్యూటి సిఎం పవన్ కళ్యాన్ మండిపడ్డారు. గిరిజన ఆవాసాలకు కనీస రోడ్డు సౌకర్యం కల్పించలేదన్నారు. డోలీ బాధలతో వారు ఎన్నో అవస్థలు పడ్డా పట్టించుకోలేదన్నారు. అడవి తల్లిని నమ్ముకుంటే మనకు బువ్వ పెడుతుంది.. నీడనిస్తుందని పవన్‌కల్యాణ్ అన్నారు. అలాంటి అడవిని నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగుడలో 'అడవితల్లి బాట' కార్యక్రమానికి పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారు. పలు ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి పవన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డుంబ్రిగుడలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. గిరిజన ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి నిధులు కావాలని సీఎం చంద్రబాబును కోరితే 24 గంటల్లో రూ.49 కోట్లు మంజూరు చేశారని అందుకు చంద్రబాబుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు చెబుతున్నానని అన్నారు. గిరిజన సమస్యలపై సిఎం స్పందించారని అన్నారు.. అడవి, ప్రకృతిపై నాకు అపారమైన ప్రేమ, గౌరవం ఉన్నాయి. అరకు అద్భుతమైన ప్రాంతం.. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని, పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయాలని అన్నారు. మన్యం ప్రాంతాల్లో సరైన రహదారి సౌకర్యం లేక గిరిజనులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గిరిజన ప్రజల జీవనశైలి మెరుగుపరచాల్సి ఉందని, ఈ ప్రాంతంలో రోడ్లు బాగుండాలని అన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో రోడ్లకు రూ.92 కోట్లే ఖర్చు చేసింది. కూటమి ప్రభుత్వం వచ్చాక ఏడాదిలోపే రూ.1,500 కోట్ల విలువైన పనులను మంజూరు చేశామని వివరించారు. టెండర్లు కూడా పిలిచామని,వారంరోజుల్లో పనులు ప్రారంభమవుతాయని అన్నారు. ఈ ప్రాంతంలో కూటమి పార్టీలకు ఓట్లు పడకపోయినా మీ బాగోగులు చూడటానికి మేం ఉన్నాం. ప్రభుత్వాలు, పార్టీలు మారుతుంటాయి. ఏ పార్టీ అధికారంలో ఉన్నా అభివృద్ధి జరగాలని కోరుకుంటు న్నామని పవన్‌కల్యాణ్ అన్నారు. అంతకుముందు పెదపాడు గ్రామంలో గిరిజనులతో పవన్ కళ్యాణ్ సమావేశమయ్యారు. చాపురాయి ప్రాంతాన్ని దాటుకుంటూ గిరిశిఖర గ్రామానికి ఆయన వెళ్లారు. అక్కడి ప్రజలతో సుమారు గంటసేపు మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. స్థానిక సమస్యలను ఆరు నెలల్లో పరిష్కరిస్తామని వారికి భరోసా ఇచ్చారు. ఇకపోతే అడవి తల్లి బాట' పేరుతో గిరిజన గ్రామాల్లో పూర్తి స్థాయిలో రోడ్ల అభివృద్ధికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో అడుగులు పడనున్నాయి. ఈ నేపథ్యంలో గిరిజన గ్రామాల్లో రెండు రోజులపాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటించనున్నారు. అల్లూరు సీతారామరాజు జిల్లాలో రెండు రోజులపాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటించనున్నారు. సోమవారం ఉదయం విశాఖపట్నం విమానాశ్రయం నుంచి నేరుగా అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగూడ మండలం పెదపాడు గ్రామంలోని గిరిజన ఆవాసాలను సందర్శించారు. అడవి తల్లి బాట పేరిట చేపట్టే రోడ్ల నిర్మాణానికి పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేసారు. 8వ తేదీ ఉదయం అరకు మండలం, సుంకరమిట్టలో పర్యటించనున్నారు. అక్కడ నిర్మించిన ఉడెన్ బ్రిడ్జి ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. తర్వాత అక్కడి నుంచి విశాఖపట్నం ఇందిరాగాంధీ జూలాజికల్ పార్కుకు పవన్ కళ్యాణ్ వెళ్లనున్నారు. అక్కడ ఎకో టూరిజంపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి, ఎకో టూరిజంకు ఉన్న అవకాశాలపై చర్చించనున్నారు. గిరిజన గ్రామాల మధ్య అనుసంధాన రోడ్ల అభివృద్ధి, రాష్ట్రంలో ఎకో టూరిజం ప్రోత్సాహంపై పవన్ కళ్యాణ్ ప్రధాన దృష్టిసారించనున్నారు.

# హెచ్‌సియూ విద్యార్థులపై కేసుల ఉపసంహరణ

(మొదటి పేజీ తరువాయి)

మొత్తం 400 ఎకరాలకు సంబంధించిన నకిలీ వీడియోలు, ఆడియో క్లిప్పింగ్స్ తయారు చేశారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. భూమిని చదును చేసే క్రమంలో బుల్డోజర్లను చూసి జింకలు, నెమళ్లు పారిపోతున్నట్లు నకిలీ వీడియోలు సృష్టించారని పిటిషన్‌లో పేర్కొంది. నకిలీ వీడియోలు సృష్టించిన వారిపై తగిన చర్యలు తీసుకునేలా ఆదేశించాలని ప్రభుత్వం న్యాయస్థానాన్ని కోరింది. పిటిషన్‌పై ఏప్రిల్ 24న వాదనలు వింటామని హైకోర్టు వెల్లడించింది. ఇదిలావుంటే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పోలీసులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో హెచ్‌సీయూ టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో, సబ్ కమిటీ సభ్యులైన మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటితో చర్చించిన అనంతరం భట్టి ఈ నిర్ణయం తీసుకున్నారు. జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులకు సంబంధించి కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ అధికారులకు తగు సూచనలు చేయాల్సిందిగా న్యాయశాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. కొన్ని రోజులుగా కంచ గచ్చిబౌలి భూ వివాదంపై విమర్శలు చెలరేగుతున్న తరుణంలో తెలంగాణ సచివాలయంలో కీలక సమావేశం జరిగింది. మంత్రుల కమిటీతో ఉపాధ్యాయ సంఘం, పౌర సమాజ ప్రతినిధులు భేటీ అయ్యారు. మంత్రుల కమిటీలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, మీనాక్షి నటరాజన్ , వంశీ చంద్ రెడ్డి ఉన్నారు. క్యాంపస్‌లో పోలీసుల ఉపసంహరణ, నిషేధాజ్ఞల తొలగింపు చేయాలని ఈ సందర్భంగా ప్రతినిధుల సంఘం డిమాండ్ చేశారు. నిరసనలకు సంబంధించి పెట్టిన కేసులు ఉపసంహరించాలని, కస్టడీలో ఉన్న విద్యార్థులను విడుదల చేయాలని పౌర సంఘాలు డిమాండ్ చేశాయి. 400 ఎకరాల్లో నష్టం అంచనా, జీవవైవిధ్య సర్వేకు అనుమతి కోరుతూ విజ్ఞప్తి చేశారు. అయితే, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం భూమిలో పోలీసుల బందోబస్తు కొనసాగుతుందని ఈ సందర్భంగా ప్రతినిధులకు మంత్రుల బృందం తెలిపింది. క్యాంపస్ నుంచి పోలీస్‌లను వెనక్కు తీసుకునే పక్రియపై యూనివర్సిటీతో సంప్రదింపులు జరుపుతామని చెప్పారు. విద్యార్థుల కేసుల విషయం సానుభూతితో సమీక్షిస్తామని మంత్రులు బృందం హామీ ఇచ్చారు. అయితే, కోర్టు ఆదేశాల కారణంగా సర్వేకు అనుమతి ఇవ్వలేమని తేల్చి చెప్పారు. పరిస్థితులు అనుకూలిస్తే క్యాంపస్ సందర్శనకు సిద్ధమని మంత్రుల కమిటీ- ప్రతినిధుల బృందానికి తెలియచేసింది. సచివాలయంలో సమావేశం అనంతరం ఈ మేరకు కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. విద్యార్థులపై కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు తీసుకోవాలని, దీంతో పాటు జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులపై కేసుల వాపసుకు ఆదేశాలిచ్చారు.

# సుప్రీంలో మిథున్ రెడ్డికి ఊరట

న్యూఢిల్లీ,/అమరావతిఏప్రిల్ 0 7 (రిపబ్లిక్ న్యూస్):

మిథున్ రెడ్డి తరపున వాదనలు వినిపించారు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వి.. ఈ పిటిషన్‌పై జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ ఆర్. మహదేవన్ ధర్మాసనం విచారణ జరిపింది.. కాగా, మద్యం అమ్మకాలపై సీఐడీ కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ సుప్రీంకోర్టులో ఎంపీ మిథున్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు.. ఏపీ హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాలు చేశారు మిథున్ రెడ్డి.. కాగా, మద్యం కొనుగోళ్ల వ్యవహారంలో ఆంధ్రప్రదేశ్ సీఐడీ నమోదు చేసిన కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ గత నెలలో హైకోర్టును ఆశ్రయించారు మిథున్‌రెడ్డి.. ఆ పిటిషన్‌పై విచారణ సమయంలో సీఐడీ తరుఫు న్యాయవాది మద్యం విధానంపై దర్యాప్తు తొలిదశలోనే ఉందని హైకోర్టుకు తెలియజేశారు.. ఎంపీ మిథున్‌రెడ్డిని నిందితుడిగా పేర్కొనలేదని చెప్పుకొచ్చారు.. దీంతో, ఎంపీ మిథున్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఏపీ హైకోర్టు డిస్మిస్ చేసింది.. మరోవైపు.. మరుసటి రోజునే ఏపీ సీఐడీ బృందాలు ఢిల్లీకి చేరుకున్నాయనే ప్రచారం జరిగిన తరుణంలో.. ఎంపీ మిథున్‌రెడ్డి సుప్రీంకోర్టులో ముందుస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేయడం.. ఆ పిటిషన్‌పై ఈ రోజు విచారణ జరగడంతో పాటు.. తదుపరి విచారణ వరకు మిథున్‌రెడ్డిని అరెస్ట్ చేయవద్దని ఆదేశాలు ఇచ్చింది సుప్రీంకోర్టు..

--------------

# ‘పానికన్’ గా ఉండొద్దు

**: ట్రంప్ ఆసక్తికర ట్వీట్**

**ప్రపంచ దేశాలపై వాణిజ్య సుంకాలు పెంచిన ట్రంప్**

**సొంత దేశంలోనే తీవ్రస్థాయిలో నిరసనలు**

**అమెరికన్లకు హితవు పలుకుతూ ట్వీట్**

న్యూఢిల్లీ,ఏప్రిల్ 0 7 (రిపబ్లిక్ న్యూస్):



రెండో పర్యాయం అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశాలపై టారిఫ్ లు పెంచడం ద్వారా సంచలనం సృష్టించారు. అయితే, ప్రపంచ దేశాల మాట అటుంచితే, సొంత దేశంలోనే ట్రంప్ విధానాలపై తీవ్ర స్థాయిలో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. గత కొన్ని రోజులుగా అమెరికా వ్యాప్తంగా వేలాది మంది ప్రజలు రోడ్డెక్కి నిరసనలు చేపడుతున్నారు. దీనిపై ట్రంప్ సోషల్ మీడియాలో స్పందించారు. “ఎప్పుడో దశాబ్ద కాలం కిందట చేయాల్సిన పని ఇది... ఆ పనిచేసేందుకు ఇప్పుడు మన ముందు అవకాశం నిలిచింది. ఇలాంటి సమయంలో బలహీనులుగా మారొద్దు. మూర?ంగా తయారు కాకండి... పానికన్ (బలహీనులు, మూరు?లు ఉండే కొత్త పార్టీ)గా ఉండకండి. బలంగా, ధైర్యంగా, ఓపికగా ఉండండి... ఫలితం ఎంత గొప్పగా ఉండబోతోందో చూడండి” అంటూ ట్రంప్ ట్వీట్ చేశారు. కాగా, ట్రంప్ చైనాపై అదనంగా మరో 50 శాతం టారిఫ్ విధించినట్టు తెలుస్తోంది. ఇప్పటికే చైనాపై 34 శాతం టారిఫ్ విధించారు.

## ఫిర్యాదుల పరిష్కారంలో పారదర్శకత పాటించాలి

### -నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ

**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 07(రిపబ్లిక్ న్యూస్)**



ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో తప్పనిసరిగా పాదర్శికత పాటించాలని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ అధికారులకు సూచించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 9 అర్జీలు వచ్చాయి. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆదనపు కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ యన్.చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కే.విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, సూపరింటెండెంట్లు క్రిస్టోఫర్, స్వర్ణలత, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు. **వచ్చిన అర్జీల్లో కొన్ని..**1. 42వ వార్డు రాజీవ్ నగర్ నందు తాగునీటి సమస్య పరిష్కరించాలని స్థానికులు సుబ్బయ్య, సుబ్బమ్మ, తదితరులు విన్నవించారు. 2. కే.సి. కెనాల్ శుభ్రపరిచి, చెత్తాచెదారం వేయకుండా ప్రజలకు నిబంధనలు పెట్టి, అవగాహన కల్పించాలని సోషలిస్టు యూనిటీ సెంటర్ ఆఫ్ ఇండియా (కమ్యూనిష్టు) జిల్లా ఇంఛార్జ్ హరిష్ కుమార్ రెడ్డి, స్థానికులు మల్లమ్మ, తిలక్ కోరారు. 3. ఎం.ఎం. విల్లాస్ నందు డ్రైనేజీ కాలువలు నిర్మించాలని స్థానికులు శివప్రసాద్, ఉదయ్ కిరణ్ తదితరులు విన్నవించారు. 4. కృష్ణ నగర్ నందు డ్రైనేజీ ఎక్కువ ఎత్తులో ఉందని, తద్వారా మురుగు నీరు తమ ఇళ్ళలోకి వస్తున్నాయని స్థానికులు అశోక్ ఆచారి, సురేష్ కుమార్, సాయికిరణ్ కోరారు.

## కర్నూలు జిల్లాలోని కేసీ కెనాల్ లో తీవ్రమైన కాలుష్యం నివారణకు తగిన చర్యలు తీసుకొని, శుభ్రపరచాలని డిమాండ్ చేస్తూ

### కర్నూలు నగర అడిషనల్ కమీషనర్ వినతి పత్రం అందజేసిన SUCI (C) పార్టీ

**పార్టీ జిల్లా ఇంచార్జీ వి. హరీష్ కుమార్ రెడ్డి**

**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 0 7 (రిపబ్లిక్ న్యూస్)**

కర్నూలు నగరంలో ప్రవహిస్తున్న కేసీ కాలువ ఇటీవల కాలంలో తీవ్రమైన కాలుష్యానికి గురవుతోందని తెలిపారు. కాలువ పక్కన నివసించే ప్రజలు గృహ, వాణిజ్య మలినాలను కాలువలో పడేయడం, చెత్తను పారవేయడం, కొన్ని మురికి కాలువలు కూడా కెసి కెనాల్ లో కలవడం వల్ల నీటి నాణ్యత పూర్తిగా తగ్గిపోయి, వీటి వల్ల పూర్తిగా కలుషితం అయ్యి, అనేక సమస్యలకు నిలయంగా మారిందన్నారు. ప్రజలకు దుర్వాసన, నీటి శుద్ధి సమస్యలు, డెంగీ, మలేరియా వంటి దోమల వల్ల వ్యాధులు వ్యాప్తి చెందడం, కాలువలో వాటర్ హైసింత్ మొక్కలు పెరిగి ప్రవాహాన్ని అడ్డుకోవడం, పక్కనున్న నివాసాలు,విద్యా సంస్థలు, వ్యాపార ప్రదేశాలు ఈ కాలుష్యానికి ప్రభావితమవుతున్నాయని వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని తక్షణమే యుద్ధ ప్రాతిపదికన కెసి కెనాల్ లో ఉన్న చెత్తను తొలగించి, శుభ్రపరచాలి, చెత్త పారవేతపై నిబంధనలు అమలు చేయాలి, ప్రజలకు అవగాహన కల్పించాలి, మురుగు నీటికి వేరుగా డ్రెయినేజ్ వ్యవస్థ ఏర్పాటు చేయడం లాంటి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి ఎం. తేజోవతి, పార్టీ సభ్యులు ఎం. నాగన్న, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఉలిందకొండలో ప్రమాదకరమైన బోర్ బ్లాస్టింగ్ తక్షణమే నిలిపివేయాలి

### ఇల్లు కూలిపోయిన వారికి , క్రాకులు, నెర్రెలు ఇచ్చిన వారికి నష్టపరిహారం చెల్లించాలి. సిపిఎం డిమాండ్ .

**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 07 (రిపబ్లిక్ న్యూస్)**

కల్లూరు మండలం ఉల్లిందకొండ గ్రామంలో ప్రమాదకరమైన బోర్ బ్లాస్టింగ్ నిలిపివేయాలని సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రంజిత్ భాష కు వినతి పత్రం సమర్పించడం అయినది వినతిపత్రం సమర్పించిన వారిలో సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు జి. రామకృష్ణ , మండల కార్యదర్శి కృష్ణ, మండల నాయకులు మధు ఉలిందకొండ గ్రామ ప్రజలు ఉన్నారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, మండల కార్యదర్శి కృష్ణ మాట్లాడుతూ కల్లూరు మండలం ఉలిందకొండ గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా సుబ్బారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సుబ్బయ్య, మంజీర నాగన్న, నాయకల్లు మహేశ్వర్ రెడ్డి, సంతోష్ కుమార్, మేడం నాగరాజు గారలు కంకర క్వారీలలో ప్రమాదకరమైనటువంటి బోర్ బ్లాస్టింగ్ చేస్తున్నారు వీరిపై తక్షణమే చట్టపరమైన



చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు .బోర్ బ్లాస్టింగ్ చేయడం వలన గ్రామంలోని కొన్ని ఇల్లులు పడిపోవడం, షేక్ ఇవ్వడం, కొన్ని ఇల్లులు క్రాక్ ఇవ్వడం జరిగింది. గ్రామానికి అతి సమీపంలో బ్లాస్టింగ్ చేయడం వలన సుమారు 70,80 అడుగుల లోతులో ఘాతలు వేసి, ఒక లోడు మందు సామాగ్రి వాడి బ్లాస్టింగ్ చేయడం వలన భూమి వైబ్రేట్ అయ్యి ఇల్లు కూలిపోతున్నాయి, క్రాకులు ఇస్తున్నాయి. బోర్ బ్లాస్టింగ్ లు చేసుకోవడానికి వీరికి ప్రభుత్వం ద్వారా ఎటువంటి అనుమతులు లేకపోయినప్పటికీ ఎలా పేల్చుతున్నారని ప్రశ్నించారు గతంలో ఆర్డిఓ డిడిఎంజి కలెక్టర్ వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది అయినా ఇదేచ్ఛగా బోర్ బ్లాస్టింగ్ చేయడం సొమ్ము చేసుకోవడం జరుగుతున్నది బోర్ బ్లాస్టింగ్ చేయడం వలన ఇండ్లు కూలిపోవడం క్రాకులు ఇచ్చడమే కాకుండా ప్రమాదకరమైన ఘటనలు కూడా జరగవచ్చునని ఆవేదన వ్యక్తం చేశారు . అధికారులను మేనేజ్ చేసుకుని యదేచ్ఛగా బోర్ బ్లాస్టింగ్ చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని ప్రమాదకరమైన బోర్ బ్లాస్టింగ్ను ఆపాలని లేని పక్షంలో బాధిత ప్రజలు సిపిఎం పార్టీ సంయుక్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిక చేశారు కలెక్టర్ రంజిత్ భాష స్పందిస్తూ మైనింగ్ అధికారులు రెవెన్యూ అధికారులు సంయుక్తంగా విచారణ జరిపి తక్షణమే నాకు నివేదిక పంపాలని ఆదేశాలు ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు, రాజు, కేశాలు, పాండురంగడు, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం లో పాల్గొన్న ఎం.పి బస్తిపాటి నాగరాజు

### రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతులకు మంత్రి భరత్ తో కలిసి వీల్ చైర్స్ పంపిణీ చేసిన ఎం.పి నాగరాజు






**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 07 (రిపబ్లిక్ న్యూస్):** కర్నూలును మెడికల్ హబ్ గా మారుస్తామని ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు..నగరంలో ని రెడ్ క్రాస్ లో నిర్వహించిన ప్రపంచ ఆరోగ్య దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు..ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ వారు విభిన్న ప్రతిభావంతులకు ఏర్పాటు చేసిన ఉచిత వీల్ చైర్స్ ను మంత్రి టీ.జి భరత్ తో కలిసి ఎం.పి నాగరాజు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ఎం.పి మాట్లాడుతూ ప్రతి ఒకరు తమ ఆరోగ్యం పై అవగాహన పెంచుకోవాలన్నారు.. కేంద్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి సంబంధించి అనేక పథకాలను తీసుకొచ్చిందని , వాటిని అందరూ ఉపయోగించుకోవాలన్నారు.. ఇక రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో నే మొదటి స్కిన్ సెంటర్ ని కర్నూలు లో ఏర్పాటు చేయబోతున్నారని, వాటికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానన్నారు.. దీంతో పాటు తలసెమియా బాధితుల కోసం రెడ్ క్రాస్ లో నే ఒక బ్లడ్ యూనిట్ ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ఎం.పి తెలిపారు..ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, రెడ్ క్రాస్ సొసైటీ కర్నూలు చైర్మన్ డాక్టర్.గోవింద రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## గుండ్రేవుల రిజర్వాయర్ కోసం షర్మిల పోరాటం చేయాలి

### : కొత్తూరు సత్యం డిమాండ్.

**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 0 7 (రిపబ్లిక్ న్యూస్)**

గుండ్రేవుల రిజర్వాయర్ ఏర్పాటుకై ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలు శ్రీమతి షర్మిల రెడ్డి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని కర్నూలు జిల్లా మాజీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తూరు సత్యనారాయణ గుప్తా కోరారు సోమవారం షర్మిల లేఖ పంపించారు ఈ సందర్భంగా ఆయన ను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది, ఇది 20 TMCల వర్షపాత నీటిని ఆదా చేయడంలో సహాయపడుతుందన్నారు. ఇది రైతులకు మరియు ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది, నీటిపారుదల మరియు తాగునీటి అవసరాలకు అవసరమైన నీటిని అందిస్తుంది. ఈ కీలకమైన జలాశయం పూర్తి కావడానికి మరియు మద్దతు పొందడానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మరియు కర్ణాటక ముఖ్యమంత్రులతో సంప్రదించడం చాలా కీలకమని నేను నమ్ముతున్నాను.15-20 TMCల సామర్థ్యంతో ఉన్న గుండ్రేవుల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, కొనసాగుతున్న నీటి సవాళ్లకు ఆదర్శవంతమైన పరిష్కారాన్ని అందిస్తుంది. ఇది KC కాలువపై ఆధారపడిన రైతుల నీటిపారుదల అవసరాలను తీర్చడమే కాకుండా, కర్నూలు జిల్లాలోని పశ్చిమ మండలాల్లోని అనేక గ్రామాలకు తాగునీటిని కూడా సరఫరా చేస్తుంది.ఈ ప్రాజెక్టు ప్రతిపాదనను మొదట రాష్ట్ర ప్రభుత్వానికి ఏప్రిల్ 13, 2011న సమర్పించారు. కర్నూలులోని సి బెళగల్ మండలం గుండ్రేవుల




గ్రామంలో ఉన్న ఈ ప్రాజెక్టు పూర్తిగా గురుత్వాకర్షణ ఆధారితమైనది. 2013లో, అప్పటి ప్రభుత్వం వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక (DPR)ను సిద్ధం చేయడానికి రూ.54.95 లక్షలకు పరిపాలనా అనుమతిని మంజూరు చేసింది, తరువాత దీనిని ARVEE అసోసియేషన్ పూర్తి చేసింది. నవంబర్ 19, 2015న, జిల్లా కలెక్టర్, Ch. విజయ మోహన్, అప్పటి జల వనరుల ప్రధాన కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్‌కు లేఖ రాశారు, ఈ ప్రాజెక్టు ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ మరియు పరిపాలనా అనుమతి కోరుతూ. ఒకసారి కార్యాచరణలోకి వచ్చిన తర్వాత, ఈ ప్రాజెక్టు కర్నూలు మరియు కడప జిల్లాల్లోని KC కెనాల్ యొక్క 2,65,628 ఎకరాల వ్యవసాయ భూమికి పూర్తిగా మద్దతు ఇస్తుంది, ఇది ఖరీఫ్ మరియు రబీ సీజన్లలో ప్రయోజనం చేకూరుస్తుంది.భూసేకరణ ఖర్చులను మినహాయించి, ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.2,400 కోట్లుగా ఉంది. కర్నూలులో దాదాపు 4,464 హెక్టార్లు, మహబూబ్‌నగర్ (తెలంగాణ)లో 2,371 హెక్టార్లు మరియు 2,525 హెక్టార్ల నదీ భూమి మునిగిపోతుంది. సంవత్సరాలుగా, మంత్రులు మరియు ముఖ్యమంత్రులు జిల్లాను సందర్శించినప్పుడల్లా కర్నూలు ప్రజలు ఈ సమస్యను పదే పదే లేవనెత్తారు. 2018లో, ఎన్నికలకు ముందు, ఈ ప్రాజెక్టుకు సూత్రప్రాయంగా పరిపాలనా అనుమతినిస్తూ ప్రభుత్వ ఉత్తర్వు జారీ చేయబడింది.వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో, ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం కూడా ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చింది. అయితే, పురోగతి నిలిచిపోయింది. నవంబర్ 2023లో, హైదరాబాద్‌లో జరిగిన కృష్ణా నదీ నిర్వహణ బోర్డు (KRMB) సమావేశంలో, తెలంగాణ ప్రభుత్వం గుండ్రేవుల ప్రాజెక్టును ఎజెండాగా చేర్చింది. అయితే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెద్దగా ఆసక్తి చూపకపోవడంతో ఈ అంశంపై చర్చించలేదు.ఈ ప్రాజెక్టు వాస్తవ రూపం దాల్చాలంటే బలమైన రాజకీయ సంకల్పం అవసరమని, భవిష్యత్ తరాలకు దీర్ఘకాలిక ప్రయోజనాలను చేకూర్చాలని ఒక నీటిపారుదల అధికారి సరిగ్గానే ఎత్తి చూపారు. 2018లో ఇచ్చిన హామీని ఎన్. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని టీడీపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం నెరవేర్చి, గుండ్రేవుల ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తుందని కర్నూలు ప్రజలు ఇప్పుడు ఆశిస్తున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత, 2.5 లక్షల ఎకరాలకు పైగా భూమికి సాగునీరు అందించడమే కాకుండా, కెసి కెనాల్ వెంబడి ఉన్న కర్నూలు మరియు చుట్టుపక్కల గ్రామాల తాగునీటి అవసరాలను కూడా తీరుస్తుంది. ఈ కీలకమైన ప్రాజెక్టుకు తగిన శ్రద్ధ మరియు మద్దతు లభించేలా చూసుకోవడానికి మన కాంగ్రెస్ పార్టీ ఈ సమస్యను చేపట్టాలి.ఈ సమస్యలను పరిష్కరించడానికి మీరు అవసరమైన చర్యలు తీసుకుంటారని నేను విశ్వసిస్తున్నాను అని ఆయన తెలిపారు

## నాణ్యత లేని గుడ్లు ఏజెన్సీని ఎత్తివేయాలి

**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 07 రిపబ్లిక్ న్యూస్**



నాణ్యత లేని గుడ్లు ఏజెన్సీని ఎత్తివేయాలి అని జిల్లా స్పందనలో కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వటం జరిగింది.ఈ సందర్భంగా సోషలిస్ట్ స్టూడెంట్స్ అసోసియేషన్ (SSA) శివప్రసాద్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు, రిపబ్లికన్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి మహేష్ లు మట్లాడుతూ జిల్లావ్యాప్తంగా విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి విద్యార్థులకు నాణ్యత గల గుడ్లు సరఫరా చేయాలి అని పటిష్టం చేసింది.నిబంధనల ప్రకారం ఒక ట్రే (30 గుడ్లు) బరువు 1500 గ్రాములు ఉండాలి. కానీ గుత్తేదారు చిన్న గుడ్లు అందిస్తున్నారు. ఒక్కోటి 40- 45 గ్రాములే ఉంటున్నాయి. బయటి మార్కెట్లో లభించే గుడ్డు 60- 65 గ్రాముల వరకు ఉంటుంది. గుడ్లు పక్క దారి పట్టకుండా ఉండేందుకు వాటిపై రంగులు వేయాలి. కానీ గుత్తేదారులు పట్టించుకోవడం లేదు. కానీ గుడ్ల ఏజెన్సీలు సరఫరా చేసే గుడ్లలో నాణ్యత లేని పరిమాణం లేని చిన్న,చిన్న గుడ్లు, పాడైపోయినటువంటి గుడ్లు,పగిలినటువంటి గుడ్లకు కూడా అధికారులను మభ్యపెట్టి బిల్లులు పెట్టుకొని ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న గుడ్ల ఏజెన్సీనీ తీసివేయాలని అన్నారు. కావున వీరి పైన విచారణ జరిపించి. అవినీతి కాబడినటువంటి నిధులను రికవరీ చేసి ఆ ఏజెన్సీ ని రద్దు చేయాలని, లేదు అంటే పెద్ద ఎత్తున దశలవారీగా కార్యక్రమాలు చేపడుతమని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో సురేష్,వినోద్,నరేష్ పాల్గొన్నారు.

## జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో మహిళ ఉద్యోగులను లైంగికంగా వేధిస్తున్న చర్యలు తీసుకోవాలి - ఐద్వా ఎస్ఎఫ్ఐ

**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 07 రిపబ్లిక్ న్యూస్**

విద్యాశాఖలో పనిచేస్తున్న మహిళ ఉద్యోగస్తులకు రక్షణ కల్పించాలని ఈరోజు ఎస్ఎఫ్ఐద్వా జిల్లా కమిటీల ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ నవ్య వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి అలివేలమ్మ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అబ్దుల్లా మాట్లాడుతూ విద్యాశాఖ కార్యాలయంలో పనిచేస్తున్న పలువురు మహిళా ఉద్యోగులను కొంతమంది జిల్లా విద్యాశాఖ అధికారులు వాళ్లను లైంగికంగా వేధిస్తున్నారని చాలా పత్రికల్లో ఈ మధ్యకాలంలోనే



ప్రచురమైనది. విద్యార్థులనే కాదు మహిళా ఉద్యోగులకు కూడా సమాజంలో రక్షణ లేకుండా పోతుందని ప్రధానంగా విద్యాశాఖ కార్యాలయంలోనే ఇలాంటి ఘటనలకు దారితీస్తున్నాయంటే ఇంతకన్నా దౌర్భాగ్య పరిస్థితి ఉండదని కాబట్టి ఎవరైతే మహిళా ఉద్యోగులను లైంగికంగా వేధిస్తున్నారో వారి పైన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా లైంగికంగా వేధిస్తున్న అధికారులకు వత్తాసు పలుకుతున్న జిల్లా విద్యాశాఖ అధికారిపై కూడా చర్యలు తీసుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాం. ఈ సంవత్సరం కాలంలోనే ఇలాంటి ఘటనలపై 8 మంది పై చర్యలు తీసుకున్న ఇంతవరకు ఎలాంటి మార్పు రాలేదని కాబట్టి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కోశాధికారి సుజాతమ్మ జిల్లా నాయకులు శ్యామల పద్మ పర్వీన్ వేనమ్మా అనసూయమ్మ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు అబుబక్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో సీట్ల సంఖ్య పెంచాలి - ఎస్ఎఫ్ఐ

**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 0 7 (రిపబ్లిక్ న్యూస్)**



కర్నూలు జిల్లా నిత్యం వలసలకు నిలయంగా ఉంది అని అందులో ప్రధానంగా విద్యార్థినిలు కూడా వాళ్ళ తల్లిదండ్రులతో వలసలకు వెళ్లే పరిస్థితి నెలకొంది విద్యార్థినీలు వలసలకు వెళ్లకుండా నివారించడానికి కేజీబీవీ లలో సీట్ల సంఖ్య పెంచాలని ఈరోజు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ నవ్య వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అబ్దుల్లా జిల్లా కమిటీ సభ్యులు అబుబక్కర్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో కేజీబీవీ లలో చదవాలనే కోరిక చాలామంది విద్యార్థినిలకు ఉందని అందులో భాగంగానే 40 సీట్లు ఉంటే దానికి రెట్టింపు దరఖాస్తులు వస్తున్నాయని దాంతో చాలామంది కేజీబీవీ లలో చదవాలనే కోరిక ఉన్న సీట్లు రాకపోవడంతో చదువుకు దూరం అవుతున్నారని, దాంతోపాటు సీట్లు రాకపోవడంతో విద్యార్థినీలు వాళ్ళ తల్లిదండ్రులతో పాటు వలసలకు వెళుతున్నారని దాంతో విద్యార్థులు చదువులు మధ్యలోనే ఆగిపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని కాబట్టి జిల్లా కలెక్టర్ గతంలో ఎస్ఎఫ్ఐ వినతి పత్రం ఇవ్వడంతో వచ్చే సంవత్సరం సీట్లు సంఖ్య పెంచే ప్రయత్నం చేస్తామని అన్నారని కానీ ఇప్పటికీ సీట్లు పెంచలేదని కాబట్టి ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి కేజీబీవీ లలో సీట్లు పెంచి విద్యార్థినిల చదువులకు దోహద పడాలని వారు డిమాండ్ చేశారు.

# 5వ రోజు 10వ తరగతి మూల్యాంకనం



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 0 7 (రిపబ్లిక్ న్యూస్)**
10వ తరగతి పరీక్షల కు సంబంధించి అన్ని సబ్జెక్టుల మూల్యాంకనం ఈరోజుకు 144180 పేపర్ల మూల్యాంకనం జరిగింది. దీంతో ఐదురోజులకు గాను అనగా ఈరోజుకు 75.31% గా నమోదయ్యింది. మూల్యాంకన కేంద్రంలో ఎటువంటి అసౌకర్యాలు లేకుండా చర్యలు చేపట్టడం జరిగింది. ప్రశాంతమైన వాతావరణంలో మూల్యాంకనం ప్రారంభమైంది. మూల్యాంకన విధుల్లో సోమవారం చీఫ్ ఎగ్జామినర్లు 116 మంది, 690 మంది అసిస్టెంట్ ఎగ్జామినర్లు 202 మంది స్పెషల్ అసిస్టెంట్లు హాజరయ్యారు. మూల్యాంకనానికి హాజరైన వారికి ఎటువంటి అసౌకర్య లేకుండా విద్యాధికారులు పర్యవేక్షించారు.

## గొర్రెల కాపరి లింగన్న కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 07(రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు జిల్లా కురువ సంఘం. ఎమ్మిగనూరు మంత్రాలయం రహదారి ప్రమాదంలో మృతి చెందిన గొర్రెల కాపరి కురువ లింగన్న కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కర్నూలు జిల్లా కురువ సంఘం అసోసియేట్ అధ్యక్షులు గుడిసె శివన్న, గౌరవ అధ్యక్షులుకే. కిష్టన్న ప్రదానకార్యదర్శి ఎం.కే. రంగస్వామి,కోశాధికారి కె.సి. నాగన్న జిల్లా నాయకులు బి. సి. తిరుపాల్ డిమాండ్ చేశారు. గోర్రేల కాపరులు ఎదురుకొంటున్న సమస్యల పై చర్చించి ప్రభుత్వం తక్షణమే స్పందించి మృతి చెందిన కురువ లింగన్న కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని, అలాగే గాయపడిన వారికి చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం అందించాలని వారు కోరారు

## సీతారాముల రథోత్సవం లో పాల్గొన్న ఎం.పి బస్తిపాటి నాగరాజు



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 0 7 (రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు రూరల్ మండలంలోని పంచలింగాల గ్రామంలో నిర్వహించిన సీతారాముల రథోత్సవం లో ఎం.పి బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు.. రథోత్సవం సందర్భంగా సీతారాముల రథానికి ప్రత్యేక పూజలు చేసిన ఆయన , అనంతరం గ్రామస్తులు తో కలిసి రథాన్ని ముందుకు లాగారు..ఈ సందర్భంగా సీతారాముల ఆశీసులు , దీవెనలు అందరి పై ఉండాలని ఎం.పి ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో ఎం.పి వెంట గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య

**జగిత్యాల జిల్లా ప్రతినిధి,**
**ఏప్రిల్ 07( రిపబ్లిక్ న్యూస్ )**
మద్యానికి బానిసై, జీవితంపై విరక్తి చెంది ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన వెల్గటూర్ మండలంలో చోటుచేసుకుంది. వెల్గటూర్ ఎస్సై ఆర్. ఉమాసాగర్ తెలిపిన వివరాల ప్రకారంగా జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని స్తంభంపల్లి గ్రామానికి చెందిన జక్కుల రమేష్ (41) గత పది సంవత్సరాల నుండి అతిగా మద్యానికి బానిసై, తన జీవితంపై విరక్తి చెంది ఈనెల 4న పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం చేయగా, గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా, చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందాడు. మృతుడి భార్య జక్కుల వనిత ఫిర్యాదు మేరకు, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉమా సాగర్ వెల్లడించారు.



మృతుడు రమేష్( ఫైల్ ఫోటో )

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జెమ్ కేర్ కామినేని హాస్పిటల్ నందు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం







**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 07(రిపబ్లిక్ న్యూస్)**
జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారు కర్నూలు నందలి జెమ్ కేర్ కామినేని హాస్పిటల్ నందు ఏర్పాటు చేసిన ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ఏప్రిల్ 7 సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సు కు ముఖ్య అతిథిగా బి. లీలా వెంకట శేషాద్రి సెక్రటరీ, న్యాయ సేవా అధికార సంస్థ, కర్నూలు హాజరయ్యారు. జడ్జి మాట్టాడుతూ వరల్డ్ హెల్త్ ఆర్గనైజషన్ ప్రతి సంవత్సర%శీ% ఏప్రిల్ 7 న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించారని తెలిపారు. ప్రజలు తమ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించ కుండా రోజు నడక మరియు యోగ చేయాలనీ సూచించారు. ఏదయినా యాక్సిడెంట్(హిట్ అండ్ రన్ కేసులు) జరిగినప్పుడు భాదితుడు పోలీస్ లను సంప్రదిస్తే నష్టపరిహారం గవర్నమెంట్ ఇస్తారని తెలిపారు.డాక్టర్ చంద్ర శేఖర్ మ్యాట్లాడుతూ ఏదయినా ఆరోగ్య సమస్య వచ్చినప్పుడు వెంటనే డాక్టర్ ను సంప్రదిస్తే ఆ రోగం పెద్దది కాకుండా త్వరగా నయం చేయ వచ్చని తెలిపారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు,డాక్టర్ ఎస్ వి చంద్రశేఖర్ సి.ఇ.ఓ.ఆఫ్ జిమ్ కేర్ కామినేని హాస్పిటల్, డాక్టర్ శృతి గైనకాలజిస్ట్,డాక్టర్ రాఘవేంద్ర కార్డియాలజిస్ట్,డాక్టర్ నిశాంత్ రెడ్డి న్యూరాలజిస్ట్,డాక్టర్ జి రామ మోహన్ రెడ్డి,డాక్టర్ బాలమురళీకృష్ణ,డాక్టర్ రవిబాబు,లయన్స్ క్లబ్ మెంబర్స్తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యను పరిష్కరించాలి..

### మంత్రి టి.జి భరత్





**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 07 (రిపబ్లిక్ న్యూస్)జీ** ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. నగరంలోని జొహరాపురం తెలుగుగేరిలో ఆయన వార్డు పర్యటన చేపట్టారు. ప్రజలను నేరుగా కలిసి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా త్రాగునీరు వాసన వస్తోందని స్థానికులు మంత్రితో చెప్పారు. వెంటనే మున్సిపల్ అధికారులతో మాట్లాడిన మంత్రి టి.జి భరత్.. తగు చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను వెంటనే మార్చాలని మంత్రి అన్నారు. మురుగుకాలువలు శుభ్రం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విలేకరిపై దాడి చేసిన ఎర్రమట్టి మాఫియా పై కేసు నమోదు చేయాలి

### యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 07(రిపబ్లిక్ న్యూస్)**
ఆలూరు నియోజకవర్గం లోని దేవనకొండ మండలంలో పల్లె సాక్షి పత్రిక విలేఖరి భీమ లింగడు పై దాడి చేసిన ఎర్రమట్టి మాఫియా పై కేసు నమోదు చేయాలని యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సత్యనారాయణ చిన్న రామాంజనేయులు జిల్లా ప్రధాన కార్యదర్శి డి చంద్రమోహన్ జిల్లా కార్యవర్గ సభ్యులు విజయ్ డిమాండ్ చేశారు. సోమవారం డిఆర్ఓ వెంకట నారాయణమ్మకు యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బాధిత జర్నలిస్టు భీమలింగడు కుటుంబ సభ్యులతో తో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూదేవనకొండలో. మట్టి మాఫియా అక్కడినుండి ఎలాంటి అనుమతులు లేకుండా తవ్వుతున్న మట్టి నిల్వలకు సంబంధించి వార్త సేకరణలో భాగంగా ఫోటోలు తీస్తున్న భీమ లింగడు పై మట్టి మాఫియా అనుచరులు కన్నప్ప ,ఉరుకుందు ఇనుప రాడ్, రాళ్లతో దాడి చేసి హత్య చేయడానికి పూనుకున్నారన్నారు. ఈ దాడిలో విలేఖరి తలకు తీవ్ర గాయాలు కావడం జరిగింది .అలాగే సెల్ ఫోన్ మరియు ఉంగరం కూడా దౌర్జన్యంగా లాక్కున్నారు. వెంటనే ఈ ఘటనపైకేసు నమోదు చేయాలని దేవనకొండ సర్కిల్ సీఐ కు విన్నవించిన పట్టించుకోకుండా అలసత్వం వహిస్తున్నారన్నారు.. ఈ ఘటనపైవిచారణ చేయించి దాడి చేసిన మట్టి మాఫియా అనుచరులు కన్నప్ప ఉరుకుందు లపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. జర్నలిస్టులపై దాడులు జరగకుండా రక్షణ చర్యలు కల్పించాలని విన్నవించడం జరుగుతుందన్నారు.

## కొలతల ప్రకారమే ఉపాధి కూలీలకు వేతనం

**:- కిరణ్ (ఎంజిఎన్ఆర్ఇజిఎస్ టిఎ)**



**పాములపాడు ఏప్రిల్-7 రిపబ్లిక్ న్యూస్ :-**
కొలతల ప్రకారమే ఉపాధి కూలీలకు వేతనం చెల్లించనున్నట్లు టెక్నికల్ అసిస్టెంట్- కిరణ్ అన్నారు. సోమవారం మండలంలోని, భానుముక్కల గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా టిఏ- కిరణ్ మాట్లాడుతూ చిన్నపిల్లలను ఎండకు తీసుకురావద్దని, 18 సంవత్సరాలలోపు పిల్లలు పనిలోకి రాకూడదని అన్నారు. కొలతల ప్రకారం పని చేయాలని, అప్పుడే మంచి కూలి వస్తుందని సూచించారు. ఉదయం 7 గంటలకు ఫోటో దిగాలని తెలిపారు. పనులు కూడా నాణ్యతగా చేస్తే, మన గ్రామానికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో భానుముక్కల ఫీల్డ్ అసిస్టెంట్, మేటీలు, ఉపాధి హామీ కూలీలు పాల్గొనడం జరిగింది.

## తల్లులు గర్భిణిగా ఉన్న సమయంలో బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలి









**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 07(రిపబ్లిక్ న్యూస్):** కర్నూలు, తల్లి మరియు నవజాత శిశువుల ఆరోగ్యం విషయం లో "ఆరోగ్యకరమైన ప్రారంభం %-% ఆశాజనక భవిష్యత్తు" నినాదంతో ముందుకు సాగాలని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కర్నూల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ అన్నారు. సోమవారం కర్నూల్ మెడికల్ కాలేజీలో యన్.యస్.యస్ %do% కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో న్యూ లెక్చరర్ గ్యాలరీ యందు "ప్రపంచ ఆరోగ్య దినోత్సవం" ఏప్రిల్ 7 ను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ తల్లులు గర్భిణిగా ఉన్న సమయంలో బలవర్ధకమైన ఆహారం తీసుకోవడం, టీకాలు, సురక్షితమైన ప్రదేశంలో కాన్పులు కావడం, కాన్పు తర్వాత తల్లి బిడ్డల అరోగ్యం విషయంలో ప్రతిష్టమైన ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పాటు చేయడం ద్వారా తల్లి మరియు పిల్లల భవిష్యత్తు ఆశాజనకంగా ఆరోగ్యకరంగా ఉంటుందని ఆమె అన్నారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ విభాగం నిర్వహించిన క్విజ్ యందు గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ లు డాక్టర్. హరి చరణ్, డాక్టర్ రేణుకా దేవి, కమ్యూనిటీ మెడిషన్ విభాగము ప్రొఫెసర్ %do% హెచ్.ఓ.డి డాక్టర్ సుధా కుమారి, ప్రొఫెసర్ సింధియాశుభప్రద యన్.యస్.యస్ కార్యక్రమ అదికారి డా. అరుణ మరియు వివిధ విభాగాల అధిపతులు, అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు పీజీ, యూజి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## జిల్లా ఐ ఎన్ టి యు సి నూతన కార్యవర్గ ఎన్నిక

### అధ్యక్షులు బి బతుకన్న..





**కర్నూలు, ప్రతినిధి ఏప్రిల్ 07 రిపబ్లిక్ న్యూస్**
ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షులు, మాజీ మంత్రి వర్యులు శ్రీ జీ.సంజీవరెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు జిల్లా ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు బి బతుకన్న ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశము కర్నూల్ సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా సుధాకర్ బాబు మాట్లాడుతూ కార్మికుల కోసం, కర్షకుల కోసం నిరంతర పోరాటం చేస్తున్న అతి పెద్ద కార్మిక సంఘము ఐ ఎన్ టి యు సి అని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బి బతుకన్న మాట్లాడుతూ కార్మికులందరికీ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం ఐ ఎన్ టి యు సి పని చేస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు తమ బాధ్యతను నిర్వర్తించాలని అన్నారు. కార్మికులు వారి హక్కులకి నిరంతరం కాంగ్రెస్ పార్టీ ఐ ఎన్ టి యు సి సంస్థ పని చేస్తుందని, అండగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిటీ అధ్యక్షులుగా రేపల్లె ప్రతాప్ ని ఎన్నుకోవడం జరిగింది. అదే విధంగా ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్, గవర్నమెంట్ ప్రెస్, రైల్వే డిపార్ట్మెంట్, మున్సిపల్ డిపార్ట్మెంట్, భవన నిర్మాణ కార్మికులు, ఫోటో గ్రాఫర్స్, ఆటో యూనియన్, స్లీపర్స్ వారు నియామక పత్రాలను అందుకున్న వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు నియోజక వర్గ కోఆర్డినేటర్ అనంత రత్నం మాదిగ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ ఎన్ సి బజారన్న, జిల్లా మైనారిటీ అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, మాజీ ఎస్సీ సెల్ చైర్మన్ ఎండ్లూరి లాజరస్, జిల్లా మహిళా కాంగ్రెస్ ఎస్ ప్రమీల, జిల్లా సేవాదళ్ ఏ వెంకట సుజాత, మాజీ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గుప్త, సయ్యద్ నవీద్, అబ్దుల్ హై, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ రాఘవేంద్రప్రసాద్, గవర్నమెంట్ ప్రెస్ హసన్ భాష, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సురేష్, ఆనందం, జేమ్స్, మహేష్, ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలు



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 0 7(రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలు ఈనెల 5 6 తేదీలలో బి క్యాంప్ లోని శ్రీ లక్ష్మీ టీజీ వెంకటేష్ కళ్యాణ మండపంలో పోటీలు జరిగాయి .అందులో మొత్తం ఏడు జిల్లాలు రావడం జరిగింది. చిల్డ్రన్స్ జూనియర్ సీనియర్ విభాగాల్లో మొత్తం కర్నూలు జిల్లాకు పాయింట్ ఫైవ్ టు కిక్ లైట్ రింగ్ ఫైట్ ఫుల్ కాంటాక్ట్ ఈవెంట్లలో 57 బంగారు పథకాలు 25 వెండి పథకాలు 16 రజిత పథకాలు వచ్చాయి మొదటి బహుమతి తీసుకుంది రెండవ స్థానంలో ఈస్ట్ గోదావరి 18 బంగారు పతకాలు ఐదు వెండి తకాలు ఒకటి రజిత పథకం మెడలు తో రెండవ స్థానంలో నిలిచింది కడప జిల్లా కిక్ బాక్సింగ్ పోటీలలో 16 బంగారు పథకాలు ఆరు వెండి పథకాలు ఐదు రజిత పథకాలతో మూడవ స్థానం దక్కించుకుంది దీనికి త్రినాధ్ కిక్ బాక్సింగ్ అకాడమీ ప్రెసిడెంట్ చైర్మన్ కిక్ బాక్సింగ్ ని మరింత ముందుకు పోటీలలో వెళ్లాలని జాతీయస్థాయి పోటీలలో మంచి ప్రతిభను కనబడుచాలని పిల్లలను కోచ్ నరేంద్రను అభినందించారు. అలాగే ఈ కార్యక్రమానికి కేవీ సుబ్బారెడ్డి ఎస్పి విజయ మనోహర్ డాక్టర్ శశివర్ధన్ డాక్టర్ శ్వేతా మేడం %బజూంట% ప్రెసిడెంట్ రాఘవేంద్ర రాజ్ టిడిపి 22వ వార్డు కైప పద్మావతి ఈ పోటీలలో విజయం పొందిన క్రీడాకారులకు మెడల్స్ వేసి అభినందించారు మన కర్నూలు జిల్లా మొదటి స్థానంలో రావడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పి జాతీయస్థాయిలో జరిగే పోటీలో కూడా కర్నూలు క్రీడాకారులు మంచి పథకాలను తీసుకురావాలని కర్నూల్ జిల్లా కిక్ బాక్సింగ్ క్రీడాకారులను అభినందించారు.

# మార్కెట్లో మండే మంటలు

## భారీగా నష్టపోయిన సూచీలు - సెన్సెక్స్ 3వేలు...నిఫ్టీ వేయికి పైగా పాయింట్ల పతనం

ముంబై,,ఏప్రిల్ 0 7 (రిపబ్లిక్ న్యూస్):
దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం భారీ నష్టాల్లో ముగిశాయి. మండే మంటలతో భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి. ఉదయం మిశ్రమంగా మొదలయిన సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప నష్టాల్లో ప్రారంభం కాగా, బ్యాంక్ నిఫ్టీ, బ్యాంకెక్స్, ఫిన్ నిఫ్టీ స్వల్ప లాభాలతో మొదలయ్యాయి. అయితే అమ్మకాల ఒత్తిడి నేపథ్యంలో నిమిషాల వ్యవధిలో మార్కెట్లు పతనం ప్రారంభమైంది. అదే కొనసాగి చివరికి భారీ స్థాయిలో ఇండెక్సులు కింద పడిపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లన్నీ నష్టాలు నమోదు చేయగా మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. మార్కెట్లు- ముగిసే వారాంతానికి సెన్సెక్స్ 930.67 పాయింట్లు-, నిఫ్టీ భారీగా 345.65 పాయింట్లు-, బ్యాంక్ నిఫ్టీ స్వల్పంగా 94.65 పాయింట్లు కోల్పోయాయి. అటు ఆసియా మార్కెట్లు కూడా నష్టాల్లో ముగిశాయి. జపాన్ నిక్కీ భారీగా 2.67 శాతం నష్టంతో ముగియగా, హాంకాంగ్ హాంగె సెంగ్ 1.55 శాతం నష్టంతో ముగిశాయి. ఈ క్రమంలోనే భారత స్టాక్ మార్కెట్లు



సోమవారం భారీగా పతనమయ్యాయి. రికార్డు స్థాయిలో సెన్సెక్స్ 3వేల పాయింట్లు- పతనం కాగా.. నిఫ్టీ వెయ్యి పాయింట్లకుపైగా పతనమైంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాలతో పాటు అమెరికా స్టాక్ మార్కెట్లు రికార్డు స్థాయిలో పతనమయ్యాయి. మరో వైపు ఆసియా మార్కెట్లు సైతం భారీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. హాంకాంగ్, చైనా మార్కెట్లు- దాదాపు 10శాతం పతనమ్యాయి. ఈ భయాలు దేశీయ మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపాయి. ఈ క్రమంలోనే సోమవారం ప్రారంభంలోనే సెన్సెక్స్ 3వేల పాయింట్లుకుపైగా పతనమైంది. నిఫ్టీ వెయ్యి పాయింట్లకుపైగా తగ్గింది.ఏప్రిల్ 4న బీఎస్ఈలో జాబితా అయిన అన్ని షేర్ల మొత్తం మార్కెట్ క్యాప్ రూ.4,03,34,886.46 కోట్లు- ఉండగా.. నేడు మార్కెట్లు ప్రారంభమైన కొద్దిసేపటికి రూ.3,83,95,173.56 కోట్లకు తగ్గింది. ప్రారంభంలోనే పెట్టుబడిదారుల మూలధనం రూ.19,39,712.9 కోట్ల సంపద ఆవిరైంది. సెన్సెక్స్‌లో భారతి ఎయిర్టెల్ మాత్రమే గ్రీన్ జోన్‌లో ఉంది. కానీ, కేవలం ఒకశాతం కంటే తక్కువగానే పెరిగింది. మరో వైపు ఇన్ఫోసిస్, టాటా మోటార్స్ భారీ నష్టాలను చవిచూశాయి. బీఎస్ఈలో 2289 షేర్లు ట్రేడవుతున్నాయి. ఇందులో 1,029 స్టాక్‌లు బలంగా కనిపిస్తున్నా.. 1,101 నష్టాల్లో కొనసాగుతున్నాయి. 24 షేర్లు ఒక సంవత్సరం గరిష్ట స్థాయికి, 23 షేర్లు ఒక సంవత్సరం కనిష్ఠానికి చేరాయి. ప్రస్తుతం నిఫ్టీలో గోద్రేజ్ కన్స్యూమర్, -టె-ంట్ ఫార్మా మాత్రమే లాభాల్లో ఉండగా.. -టె-ంట్, టాటా స్టీల్, టాటా మోటార్స్, ఓఎన్‌జీసీ, హెచ్‌సీఎల్ -టె-క్, హిందాల్కో, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, జియో ఫైనాన్స్, హీరో మోటోకార్ప్, అదానీ పోర్ట్స్ భారీగా నష్టాల్లో కొనసాగుతున్నాయి.

# తోపుదుర్తి సోదరుల వలలో చిక్కకండి

## కుల రాజకీయాలను ప్రోత్సహించడం మానండి

## జగన్ రాప్తాడు పర్యటనపై సునీత ఆగ్రహం

అనంతపురం,,ఏప్రిల్ 0 7 (రిపబ్లిక్ న్యూస్): వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. రాప్తాడు పర్యటనపై స్పందించిన ఎమ్మెల్యే పరిటాల సునీత.. సంచలన వ్యాఖ్యలు చేశారు.. మరోసారి తోపుదుర్తి సోదరులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఆమె... జగన్మోహన్ రెడ్డికి దమ్ముంటే రాప్తాడు వైసీపీ టికెట్ బీసీలకు ప్రకటించాలని డిమాండ్ చేశారు.. తోపుదుర్తి బ్రదర్స్ చెప్పిన తప్పుడు మాటలు నమ్మి రాప్తాడులో ఫ్యాక్షన్ రాజకీయాలు చేయొద్దని సూచించారు.. ఇద్దరి మధ్య జరిగిన గొడవను తోపుదుర్తి బ్రదర్స్ రాజకీయం చేస్తున్నారు.. లింగమయ్య మరణంపై మొదటిగా బాధపడిన వ్యక్తిని నేనే.. దాడి చేసిన వ్యక్తుల్ని వెంటనే అరెస్టు చేసి రిమాండ్ కూడా తరలించారు.. బీసీల పార్టీ ఏదైనా ఉందంటే అది ఒక తెలుగుదేశం పార్టీ మాత్రమే. జగన్ మోహన్ రెడ్డి.. లింగమయ్య కుటుంబానికి ఏదైనా సాయం అందించు.. అంతేగాని తోపుదుర్తి బ్రదర్స్ చెప్పిన మాట విని బీసీ కులాల్లో చిచ్చు పెట్టకు.. ఇప్పటికైనా చనిపోయిన లింగమయ్య కుటుంబానికి సాయం చేయడానికి నేను ముందుంటాను అని స్పష్టం చేశారు. జగన్ పర్యటనపై ఎమ్మెల్యే పరిటాల సునీత సంచలన వ్యాఖ్యలు చేశారు.. జగన్‌ని రాకుండా ఆపే దమ్ము, ధైర్యం రెండూ ఉన్నాయి.. ఎక్కిన హెలికాప్టర్ ను దిగకుండా తిరిగి పంపే శక్తి కూడా ఉందన్నారు.. మా కార్యకర్తలు, నాయకులు కూడా అదే కోరుతున్నారు.. కానీ, మాకు సీఎం చంద్రబాబు ఇలాంటి సంస్కృతి నేర్పలేదన్నారు. గతంలో పరిటాల రవి పులివెందులకు వెళ్లినప్పుడు మీరు అడ్డుకున్నారు. వాహనాలు తనిఖీ చేసి.. మూడు వాహనాలకే అనుమతి ఇచ్చారు అని పాత ఘటనను గుర్తుచేశారు.. ఒక చావును రాజకీయం చేయడానికి జగన్ రెడ్డి వస్తున్నాడు.. ఇక్కడ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయకుండా బాధిత కుటు-ంబానికి సాయం చేయాలి.. ప్రకాష్ రెడ్డి చెప్పిన మాటలు విని జగన్ వస్తున్నాడు.. బీసీల మీద అంత ప్రేమ ఉంటే.. రాప్తాడు ఇంఛార్జ్‌ని బీసీకి ఇవ్వాలని సలహాఇచ్చారు. టీ-డీపీ నేతలు ఎక్కడా సంయమనం కోల్పోవద్దు.. ఎవరూ సహనం కోల్పోవద్దు అని సూచించారు.

---------------

# రోడ్డు ప్రమాదంలో డిప్యూటీ కలెక్టర్ మృతి

## సంతాపం తెలిపిన సీఎం చంద్రబాబు



అమరావతి,ఏప్రిల్ 0 7 (రిపబ్లిక్ న్యూస్):రోడ్డు ప్రమాదంలో డిప్యూటీ కలెక్టర్ మృతి చెందిన సంఘటన సోమవారం చిత్తూరు రహదారి సంబేపల్లె మండలం, ఎర్రగుంట్ల వద్ద చోటుచేసుకుంది. హెచ్ఎన్ఎన్ఎస్ డిప్యూటీ కలెక్టర్ రమాదేవి వాహనం పీలేరు నుంచి రాయచోటి కలెక్టరేట్‌కు రెండుకార్లు ఢీకొట్టుకున్నాయి. ఈ ప్రమాదంలో రమాదేవి మృతి చెందగా, పలువురికి తీవ్ర గాయలయ్యాయి. ఈ ప్రమాదంలో డిప్యూటీ కలెక్టర్ రమాదేవి ప్రయాణిస్తున్న కారు నుజ్జు నుజ్జు కావడంతో ఆమె కారులో ఇరుక్కున్నారు. అక్కడున్న స్థానికులు పరుపరుగున వచ్చి రమాదేవిని వెలికితీశారు. తీవ్రంగా గాయపడిన ఆమెను రాయచోటి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా రమాదేవి మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. క్షతగాత్రులు రాయచోటి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సంఘటన ప్రదేశానికి చేరుకున్న పోలీసులు రమాదేవి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి.. ఆమె కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదంపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రమాదేవి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం ప్రకటించారు.

..........................................................................ద

# పోలీసుల విచారణకు హాజరైన ప్రభావతి



అమరావతి,ఏప్రిల్ 0 7 (రిపబ్లిక్ న్యూస్):
గుంటూరు జీజీహెచ్ మాజీ సూపరింటెండెంట్ ప్రభావతి పోలీసుల విచారణకు హాజరయ్యారు. సోమవారం ఉదయం విచారణ నిమిత్తం ప్రభావతి ఒంగోలు ఎస్పీ కార్యాలయానికి వచ్చారు. అయితే మధ్యాహ్నం విచారణకు హాజరుకావాలని ఎస్పీ దామోదర్ చెప్పారు. దీంతో ఎస్పీ కార్యాలయం నుంచి ప్రభావతి తిరిగి వెళ్లిపోయారు. ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజుపై కస్టోడియల్ టార్చర్ కేసులో డాక్టర్ ప్రభావతి ఐదవ నిందితురాలిగా ఉన్నారు. ఈకేసులో రెండు రోజుల పాటు ప్రభావతిని విచారించేందుకు ఎస్పీ దామోదర్ ముందస్తుగా ఆమెకు నోటీసులు ఇచ్చారు. నోటీసులు అందుకున్న ప్రభావతి ఈరోజు ఉదయం 10 గంటలకు విచారణకు వచ్చారు. కానీ ఎస్పీ కార్యాలయంలో మీ కోసం కార్యక్రమంతో పాటు డీజీపీ వీడియో కాన్ఫరెన్స్ ఉండటంతో ఎస్పీ బిజీగా ఉన్నారు. ఈ నేపథ్యంలో మధ్యాహ్నం 1:30 గంటకు హాజరుకావాలని ప్రభావతికి పోలీసులు తెలిపారు. దీంతో వెళ్లిపోయిన ప్రభావతి తిరిగి 1:30 గంటలకు విచారణకు రానున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అప్పటి నరసాపురం ఎంపీగా ఉన్న రఘురామ కృష్ణం రాజుపై కస్టోడియల్ టార్చర్ జరిగినప్పటికీ మెడికల్ రిపోర్డులు మార్చి కోర్టుకు నివేదించారంటూ ప్రభావతిపై ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆరోపణలపై ఫిబ్రవరి 7న మొదటి సారి ప్రభావతి విచారణకు హాజరైనప్పటికీ దాటవేత ధోరణిలోనే సమాధానం ఇచ్చారు. ఎస్పీ దామోదర్ అడిగిన ప్రతీ ప్రశ్నకు తెలియదు, గుర్తులేదు అంటూ సమాధానం ఇచ్చారు. దీంతో మరోసారి ప్రభావతిని విచారించేందుకు నోటీసులు ఇచ్చారు పోలీసులు. నేడు, రేపు విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పోలీసులు పేర్కొన్నారు. ఈ క్రమంలో ఈరోజు ఉదయమే ప్రభావతి విచారణకు వచ్చారు. అయితే ఎస్పీ బిజీ షెడ్యూల్ ఉండటంతో మధ్యాహ్నం విచారణకు హాజరు అవ్వాలని చెప్పడంతో ప్రభావతి తిరిగి వెళ్లిపోయారు.

# కుక్క దాడిలో మృతి చెందిన బాలుడు

## కుటుంబానికి రూ. 5 లక్షల పరిహారం

## వీధి కుక్కల సంతతి పెరగకుండా పకడ్బందీగా స్టెరిలైజేషన్

## ముందు జాగ్రత్త చర్యలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం



అమరావతి,ఏప్రిల్ 0 7 (రిపబ్లిక్ న్యూస్):గుంటూరు నగరంలో వీధి కుక్క దాడిలో మృతి చెందిన నాలుగేళ్ల బాలుడు కె ఐజక్ కుటుంబానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూ.5 లక్షల పరిహారం ప్రకటించారు. సీఎం ఆదేశాలతో బాలుడి కుటుంబానికి సోమవారం పరిహారం అందించారు. బాలుడి కుటుంబానికి ముఖ్యమంత్రి సానుభూతి తెలిపారు. మరోవైపు రాష్ట్రంలో రోజురోజుకూ పెరుగుతున్న వీధి కుక్కల సంతాన నియంత్రణ కోసం 4 నెలల్లో స్టెరిలైజేషన్ పక్రియ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో మొత్తం 3.43 లక్షల వీధి కుక్కలు ఉండగా, అందులో 2.03 లక్షల కుక్కలకు స్టెరిలైజేషన్ పూర్తయిందని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ ముఖ్యమంత్రికి వివరించారు. వీధి కుక్కల సంఖ్య పెరగకుండా అదుపు చేసేందుకు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ల ఖాళీల భర్తీని తక్షణం చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. గుంటూరు తరహా ఘటనలు మళ్లీ తలెత్తకుండా మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.



# సిఎం రేవంత్‌తో సింగపూర్ కాన్సుల్ జనరల్ భేటీ

హైదరాబాద్,: జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చెన్నైలోని సింగపూర్ కాన్సుల్ జనరల్ ఎడ్గార్ పాంగ్ మర్యాదపూర్వకంగా కలిసారు. వీరితో పాటు ఐటి సెక్రటరీ జయేశ్రంజన్ తదితరులు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఫ్యూచర్ సిటీ, స్కిల్ వర్సిటీ తదితర అంశాలను సిఎం ప్రస్తావించారు.

# మంగళగిరి ప్రజా సమస్యల పరిష్కారానికి బాధ్యత తీసుకుంటాం

## మన ఇల్లు.. మన లోకేష్ కార్యక్రమం ప్రారంభించిన మంత్రి లోకేష్

అమరావతి,ఏప్రిల్ 0 7 (రిపబ్లిక్ న్యూస్): మంగళగిరి ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించే బాధ్యత తీసుకుంటానని మంత్రి లోకేష్‌కుమార్ అన్నారు. నారా లోకేష్ సోమవారం మంగళగిరి నియోజకవర్గంలో మూడో రోజు 'మన ఇల్లు... మన లోకేష్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంగళగిరి నియోజకవర్గానికి చెందిన కొలనుకొండ, ఉండవల్లి, ఇప్పటం గ్రామాలతో పాటు మంగళగిరి పద్మశాలి బజారుకు చెందిన మొత్తం 624 లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను మంత్రి నారా లోకేష్ అందజేస్తున్నారు. ఈ సంధ్బంగా మంత్రి మాట్లాడుతూ.. కుప్పం కంటే ఒక్క ఓటైనా ఎక్కువ వస్తుందని చంద్రబాబుతో చేసిన ఛాలెంజ్ నిలబెట్టుకున్నానని అన్నారు. మంగళగిరి చేనేత సోదరులకు హ్యాండ్లూమ్ క్లస్టర్, స్వర్ణకారుల కోసం జేమ్స్ అండ్ జ్యువలరీ పార్క్ వస్తుందని, సులభంగా అయ్యే పట్టాలు ఈ ఏడాది ఇచ్చేస్తానని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. పడుతుందని, అటవీ, ట్యాంక్ బండ్ ప్రాంతాల్లో ఇళ్ల పట్టాలు ఇవ్వడం చాలా కష్ట సాధ్యమని, అయినా మూడు సంవత్సరాల్లోపు ఇస్తామని , మొత్తం 7వేల మంది దరఖాస్తు చేసుకుంటే.. అందులో 4,000 మంది ఒక మంగళగిరి నియోజకవర్గంలో ఉన్నారన్నారు. ఈ పట్టాన్ని రిజిస్టర్ చేసుకునే అవకాశం కూడా ఉందని రెండెళ్ల తర్వాత అమ్ముకునే హక్కు ఎన్డీయే ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. మంగళగిరి నియోజవర్గాన్ని



అభివృద్ధిలోకి తీసుకువెళతానని, ప్రజలు తనప ఉంచిన బాధ్యతను కచ్చితంగా నెరవేరుస్తాన్నారు. స్వచ్ఛందంగా సేవ చేసేందుకే కుటమి ప్రభుత్వం మీ ముందుకు వచ్చిందని, వెయ్యి కోట్ల రూపాయల ఆస్తిని ఒక రూపాయి అవినీతి లేకుండా ప్రజలకు ఇస్తున్నామని, మీకు ఏ సమస్య ఉన్న తమ ఇంటి తలుపు తట్టండి .. 24 గంటలు అందుబాటులో ఉంటానని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. కాగా బహిరంగ మార్కెట్‌లో సుమారు రూ.1,000 కోట్ల విలువైన ఆస్తులపై పేదలకు శాశ్వత హక్కును కల్పిస్తూ నివేశన పట్టాలను పంపిణీ చేస్తున్నామని మంత్రి లోకేష్ అన్నారు. 'మన ఇల్లు- మన లోకేశ్' నినాదంతో పేదలకు పట్టాభిషేకం కార్యక్రమాన్ని మంగళగిరి డాన్ బోస్కో ఉన్నత పాఠశాల వద్ద మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలిరోజు షెడ్యూల్‌లో భాగంగా మొత్తం 546 మందికి నివేశన పట్టాలను లోకేశ్ తన స్వహస్తాలతో పంపిణీ చేశారు. వారందరికీ నూతన వస్త్రాలను అందజేసి లబ్ధిదారుల కుటుంబాలతో కలసి ఫొటోలను దిగారు. ప్రారంభ సభలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... మంగళగిరిలో పోటీచేయాలని 2019లో తీసుకున్న నిర్ణయం, తదనంతర పరిణామాలు, 2024లో అత్యధిక మెజార్టీతో గెలుపొందడం వంటి విషయాలను భావోద్వేగంతో వివరించారు. మంగళగిరి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తానని ప్రకటించారు. ఇచ్చిన మాట ప్రకారం తొలి విడతగా 3,000 మందికిపైగా పట్టాలను పంపిణీ చేస్తున్నా. దేవదాయ శాఖ, రైల్వే భూముల విషయంలో కొంత సమయం పట్టే అవకాశం వుంది. వాగు భూములు, అటవీ భూముల్లో నివశిస్తున్న వారికి పట్టాలను ఇప్పించడం చాలా కష్టమైన పని. అయినా నేను చేసి తీరుతా. అందుకు మూడేళ్లు పట్టవచ్చు. మొదటి విడత ఇస్తున్న పట్టాల విలువను బహిరంగ మార్కెట్‌తో పోల్చి చూస్తే రూ.1,000 కోట్ల వరకు వుంటుందని లోకేష్ చెప్పారు. 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి 13న శంకుస్థాపన చేస్తామన్నారు. భూగర్భ డ్రైనేజి, గ్యాస్, పైప్ లైన్లు... చివరకు భూగర్భ విద్యుత్ లైన్ల పనులు కూడా మంగళగిరిలో వచ్చే రెండు నెలల్లో ప్రారంభిస్తామని లోకేష్ వివరించారు.

# నర్సింగ్ విద్యాసంస్థలను ప్రక్షాళన చేయాలి

## అవినీతి, అక్రమాలపై దృష్టి సారించాలి -హెచ్.పి.సి చైర్మన్‌కు మంత్రి సత్యకుమార్ యాదవ్

అమరావతి,ఏప్రిల్ 0 7 (రిపబ్లిక్ న్యూస్):
రాష్ట్రంలో నర్సింగ్ విద్యా సంస్థల ఏర్పాటు మరియు వాటి నిర్వహణను నియమాలకనుగుణంగా పూర్తిగా ప్రక్షాళన చేయాలని ఆరోగ్య శాఖామంత్రి శ్రీసత్యకుమార్ యాదవ్ ఆకాంక్షించారు. ఈ విషయాలను పర్యవేక్షించే హైపవర్ కమిటీ కొత్త చైర్మన్, మాజీ హైకోర్టు జడ్జి జస్టిస్ యు.దుర్గాప్రసాదరావుకు మంత్రి ఈ మేరకు సూచించారు. నూతన చైర్మన్ గాబాధ్యతలు స్వీకరించిన జస్టిస్ దుర్గాప్రసాదరావు సోమవారం నాడు మంత్రితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు పలు విషయాలను చర్చించారు. నర్సింగ్ విద్యాసంస్థల ఏర్పాటు మరియు వాటి నిర్వహణకు సంబంధించి పర్యవేక్షణ విషయాల్లో పలు లోపాలు తమ దృష్టికొచ్చాయని మంత్రి వివరించారు. పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు జరిగినట్లు ఆరోపణలొచ్చాయని, వాటికి అడ్డుకట్ట వేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో దాదాపు 560 విద్యా సంస్థల్లో,ఏడాదికి 30,000 మంది నర్సులు ఉత్తీర్ణులవుతున్నారని, వీరిలో 133 సంస్థలు అనగా



మొత్తంలో దాదాపు 25 శాతం 2019-2024 కాలంలో ఏర్పాటయ్యాయని మంత్రి వెల్లడించారు. ఈ సమయంలో భారతీయ నర్సింగ్ కౌన్సిల్ నిబంధనలను ఉల్లంఘించి పేరెంట్ హాస్పిటల్ లేకుండానే 28 సంస్థల స్థాపనకు అనుమతించారని, దీని పరిణమాల పట్ల మంత్రి ఆందోళన వ్యక్తంచేశారు. గత పది నెలల కాలంలో కూటమి ప్రభుత్వం కేవలం 15 నర్సింగ్ విద్యాసంస్థల ఏర్పాటుకు మాత్రమే లోతైన పరిశీలన అనంతరం అనుమతించదని తెలిపారు. పేరెంట్ హాస్పిటల్ లేకుండా కొత్త సంస్థల ఏర్పాటు- కోసం తనపై ఒత్తిడి వచ్చినా అనుమతించడానికి తిరస్కరించినట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. చిరునవ్వుతో రోగులకు సేవలందిచాల్సిన నర్సుల పాత్ర ఎంతో ప్రాముఖ్యత కలిగినదని, అటువంటి నర్సులను తయారు చేసే విద్యా సంస్థల ఏర్పాటు-, వాటి నిర్వహణలో అవినీతి, అక్రమాలు చోటు-చేసుకుంటే అవాంఛనీయ పరిణామాలు ఎదురువుతాయని, అందువల్ల వాటిని అడ్డుకోవాలని మంత్రి హెచ్.పి.సి. చైర్మన్ ను కోరారు. అందుకు ప్రభుత్వం పూర్తి సహకారాన్నందిస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. నర్సింగ్ విద్యాసంస్థలలో నాణ్యమైన విద్యను అందించే దిశగా సరైన పర్యవేక్షణ లోపిస్తోందని, ఈ దిశగా పటిష్టమైన చర్యలు చేపట్టాలని మంత్రి శ్రీసత్యకుమార్ యాదవ్ సూచించారు. నర్సింగ్ విద్యాసంస్థల ఏర్పాటు వాటి నిర్వహణకు సంబంధించి హెచ్.పి.సి రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్, డి.యమ్. ఇల మధ్య సరైన సమన్వయంతో మంచి ఫలితాలు సాధించేలా తగు చర్యలు చేపట్టాలని

# పేద కుటుంబాల వారు మరణిస్తే ఉచితంగా దహన సంస్కారాలు నిర్వహించాలి

## - ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు భారత్ సురక్ష సమితి నాయకుల వినతిపత్రం

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 07( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల పట్టణంలో చాలామంది నిరుపేద కుటుంబాలకు చెందిన వారు ఉన్నారు. వారి కుటుంబాలలో ఎవరైనా మరణిస్తే పట్టణంలోని స్థానిక స్మశాన వాటికలో దహన సంస్కారాల నిర్వహణ చాలా ఖర్చుతో కూడుకుంటుంది. స్మశానాలను నిర్వహించే వ్యక్తులు దహన సంస్కారాలకు సుమారు 10వేల నుండి 15వేల వరకు డిమాండ్ చేస్తుండడంతో, నిరుపేద లు ఆ ఆర్థిక భారాన్ని మోయలేక మానసిక వేదనకు గురవుతూ ఎన్నోఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని స్మశానాల నిర్వహణ మున్సిపల్ వారికి అప్పగించి నిరుపేదలకు ఉచితంగా దహన సంస్కారాలు చేసే ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ భారత్ సురక్ష సమితి నాయకులు సోమవారం ప్రజావాణిలో జగిత్యాల జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం



అందజేశారు. ఈ వినతి పత్రంలో కరీంనగర్ కార్పొరేషన్ లో ఒక్క రూపాయికే దహన సంస్కారాలు నిర్వహించే పథకం అమలులో ఉన్నందున అలాంటి పథకాన్ని జగిత్యాల లో కూడా అమలు చేసి నిరుపేదలకు భరోసా కల్పించాలని, చనిపోయిన వారి భౌతిక కాయాన్ని కాల్చేందుకు ఎలక్ట్రికల్ పరికరాలు కూడా ఏర్పాటు చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. ఈ



కార్యక్రమంలో భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు, పుప్పాల సత్యనారాయణ, చిట్ల గంగాధర్, సింగం గంగాధర్, నరెందుల శ్రీనివాస్, బండి సత్యనారాయణ , తునికి అంజన్న, బండారి మల్లికార్జున్, గొల్లపల్లి సత్యనారాయణ గౌడ్, బొందుకురు శ్రీనివాస్, కొత్తకొండ బాలయ్య , తకుర్ కిషోర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు..

# వేతనాల చెల్లింపు లేక ఇబ్బందుల పాలవుతున్న ఉపాధి హామీ సిబ్బంది

## - రాష్ట్రవ్యాప్తంగా 3,874 మంది కాంటాక్ట్ ఉద్యోగుల ఎదురుచూపులు

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 07( రిపబ్లిక్ న్యూస్)**
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలకే కాదు, ఉద్యోగులకు కూడా వేతనాలు చెల్లించగా నాలుగు మాసాలు పూర్తి కావస్తుంది. ప్రభుత్వం నుండి వేతనాలు అందకపోయినా, అప్పులు చేసి మరి ఉపాధి హామీ ఉద్యోగులు బతుకు వెళ్లదీసుకుంటూ, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా కేంద్ర ప్రభుత్వం 2005లో ఆగస్టు 25న అట్టహాసంగా ఈ పథకాన్ని ప్రారంభించింది. అరకోర వేతనాలతో ఈజీఎస్ ఉద్యోగులు, చాలీచాలని కూలి డబ్బులతో ఉపాధి హామీ కూలీలు గత 19 ఏళ్లుగా కాలం వెల్లదీస్తున్నారు. ఈ పథకం ఉద్యోగుల్లో ఏపీవో, ఈసీలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు మొత్తం కలిపి రాష్ట్రవ్యాప్తంగా 3,874 మంది ఉద్యోగులు ఉన్నట్లు సమాచారం. వీరందరికీ జనవరి 2025 మాసం నుండి ప్రభుత్వం వేతనాలను విడుదల చేయలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఉపాధి హామీ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని ప్రకటించడంతో, ఆనందోత్సాహాలతో ఉద్యోగులు సంబరాలు జరుపుకున్నారు. కానీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మొదట్లో కొంత హడావిడి చేసిన, మళ్లీ ఈ నిర్ణయాన్ని నిలిపివేశారని ఉపాధి హామీ ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు




స్పందించి మాకు రావాల్సిన పెండింగ్ వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఉపాధి హామీ పథకం ఉద్యోగులు కోరుతున్నారు.

**- పని ప్రదేశంలో మౌలిక సదుపాయాలు లేవని కూలీల ఆవేదన**

ఉపాధి హామీ పథకంలో రోజువారి కూలీ పనిచేసే కూలీల డబ్బుల చెల్లింపు మాట దేవుడెరుగు, వారికి కూడా గత నాలుగు నెలలుగా కూలీ డబ్బులు అందడం లేదని వాపోతున్నారు. అంతేకాకుండా పని ప్రదేశంలో మౌలిక సదుపాయాలు కల్పించడం లేదని, తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం



చేస్తున్నారు. పని ప్రదేశంలో మంచినీటి సౌకర్యం, నీడ ఏర్పాటు, మెడికల్ కిట్ అందుబాటులో ఉంచడం, పని ప్రదేశం రెండు కిలోమీటర్ల దూరం ఉంటే ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున రవాణా సదుపాయం కల్పించాలని, అలాగే గడ్డపార, పార పదునుల కోసం డబ్బులు చెల్లించాలని కోరుతున్నారు. అంతే కాకుండా రోజువారి కూలీ రూ.307/- చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించిన, ఇంతవరకు ఏ ఒక్క కూలికి కూడా అందలేదని వాపోతున్నారు. ప్రస్తుతం పెరుగుతున్న ధరలకు అనుకూలంగా రోజువారి కూలీ డబ్బులు రూ.600/- చెల్లించాలని ఉపాధి హామీ కూలీలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# అదరహో జయతి జయ మామ భారతం





**ఆదిలాబాద్ జిల్లా ఏప్రిల్ 07 (రిపబ్లిక్ న్యూస్):-**
ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల పరిధిలోని దుబర్ పేట్ గ్రామానికి చెందిన ప్రముఖ ఆదివాసి కళాకారుడు ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ కాత్లే శ్రీధర్ బృందం దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన జయతి జయ మామ భారతం అనే వీడియో డాక్యుమెంటరీ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు.... ఈ సందర్భంగా సంగీత్ నాటక అకాడమీ చైర్ పర్సన్ సంధ్య పురేచ మాట్లాడుతూ..... దేశంలోనే మొదటిసారి మినిస్ట్రీ ఆఫ్ కల్చర్ మరియు సంగీత్ నాటక అకాడమీ ఈ సంవత్సరం ఘనతంత్ర వేడుకలలో నిర్వహించిన జయతి జయ మన భారతం అనే కార్యక్రమాన్ని 5 వేల పైబడి కళాకారులతో విజయవంతంగా పూర్తి చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డులు చోటు దక్కడం దేశ అదృష్టంగా భావిస్తున్నామని దీనికి ఎంతో కృషి చేసిన కళాకారులకి చక్కని గుర్తింపు వస్తుందని భవిష్యత్తులో అనేక కార్యక్రమాలలో చక్కని ప్రదర్శనలు చేస్తారని ఈ యొక్క పాటని దేశ చరిత్రలోనే మొదటిసారి చరిత్రను తిరగ రాసే పాటగా వీడియో డాక్యుమెంటరీ ఉంటుందని పేర్కొన్నారు.....ప్రముఖ ఆదివాసి కళాకారుడు డైరెక్టర్ కాత్లే శ్రీధర్లిమాట్లాడుతూ.... జయతి జయ మామ భారతం అనే కార్యక్రమనికి మాకు అవకాశం లభించడమే మా అదృష్టం అంటే ప్రపంచ గిన్నిస్ రికార్డులు మాకు స్థానం లభించడం విశేషంగా నిలిచిందని ఇది మా జీవితంలోనే మరువలేని మధురానుభూతిగా నిలుస్తుందని ఈరోజు దేశం గర్వించదగ్గ పాటను వీడియో డాక్యుమెంటరీ ద్వారా చిత్రీకరిస్తున్న మినిస్ట్రీ ఆఫ్ కల్చర్ సంగీత్ నాటక అకాడమీ చైర్ పర్సన్ సంధ్య గారికి మరియు జానపద గిరిజన నృత్యాలు ఆఫీసర్ మనిషి గారికి మాకు ఇంత చక్కని అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.... కార్యక్రమంలో ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం కార్యదర్శి కాత్లే ఆనంద్ కళాకారులు గంగోత్రి రీతు తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీలో మరోమారు సమ్మె సైరన్

## మే 6వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మె - టీజీఎస్ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె నోటీసులు

**హైదరాబాద్,ఏప్రిల్ 06 (రిపబ్లిక్ న్యూస్):-**
ఆర్టీసీలో మరోమారు సమ్మె సైరన్ మోగనుంది. ఈ మేరకు కార్మిక సంఘాల జెఏసి నోటీసులు ఇచ్చింది. ఆర్టీసీ ఉద్యోగులకు నేటి వరకు జీతాలు పడలేదని ఆ సంస్థ జేఏసీ స్పష్టం చేసింది. మే 6వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మెకు దిగుతామని ఆర్టీసి జేఏసీ పేర్కొంది. మే 7వ తేదీ మొదటి డ్యూటీ నుంచి సమ్మెకు వెళతామని తెలిపింది. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలను వెంటనే నెరవేర్చాలి డిమాండ్ చేసింది. అంతకు ముందు ఆర్టీసీ యాజమాన్యానికి టీజీఎస్ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె నోటీసులు అందజేశారు. ఆర్టీసీ క్రాస్ రోడ్స్లోని బస్ భవన్లో సంస్థ ఎండీ వీసీ సజ్జనార్తో పాటు లేబర్ కమిషనర్ను కలిసి ఆర్టీసీ జేఏసీ నేతలు ఈ నోటీ-సులు అందజేశారు. ఆర్టీసీ జేఏసీ కార్మిక సంఘాల నేతల చర్చలు విఫలం కావడం వల్లే మే 7వ తేదీ నుంచి సమ్మెకు పిలుపునిచ్చామని వారు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన




హామీలను నెరవేర్చాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఆర్టీసీ లాభాల బాటలో ఉందంటూ ఇప్పటి వరకు పీఆర్సీల ఊసే లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రి-టైర్ అయిన ఆర్టీసీ కార్మికులకు ఇప్పటి వరకు వేతనాలు సైతం చెల్లించలేదని వారంతా వాపోయారు. అటు- పీఆర్సీ లేదు.. ఇటు- జీతాలు సైతం లేవంటూ ప్రభుత్వంపై ఆర్టీసీ జేఏసీ నేతలు మండిపడ్డారు. ఇక ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీ సిబ్బందితోనే నడిపించాలని సంస్థ యాజమాన్యాన్ని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే 40 వేల మంది కార్మికులు రోడ్డున పడ్డారని ఆర్టీసీ జేఏసీ నేతలు గుర్తు చేశారు. ఈ సమ్మె వ్యవహారంపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్, లేబర్ కమిషనర్కు రెండు సార్లు వినతి పత్రం సమర్పించినా.. వారి నుంచి కనీస స్పందన సైతం లేదని వారు తెలిపారు. ఇక లేబర్ జాయింట్ కమిషనర్ అయితే.. ఎలక్షన్ కోడ్ అంటూ తమ మాటను దాటవేశారని చెప్పారు. ఆర్టీసీని ప్రైవేటు పరం చేసే దిశగా ఓ కార్యక్రమం అయితే చాప కింది నీరులా కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని సంస్థ యాజమాన్యాన్ని ఆర్టీసీ జేఏసీ నేతలు హెచ్చరించారు. ఆర్టీసీ కార్మికులంతా మే 7వ తేదీ నుంచి ఉధృతంగా సమ్మె బాట పట్లనున్నట్లు జేఏసీ నేతలు స్పష్టం చేశారు.

# అంబేడ్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

## - జగిత్యాల జిల్లా దళిత సంఘాల నాయకులు



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 07 ( రిపబ్లిక్ న్యూస్ )**
జగిత్యాల రూరల్ మండలంలోని మోరపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహాన్ని కొందరు గుర్తు తెలియని దుండగులు పాక్షికంగా ధ్వంసం చేయడాన్ని జగిత్యాల జిల్లా దళిత సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. అంబేడ్కర్ విగ్రహం ధ్వంసం చేయడం సాక్షాత్తు భారత రాజ్యాంగాన్ని కించపరిచినట్లుగా భావించి, ఈ నీచమైన చర్యకు పాల్పడిన వారిని గుర్తించి దుండగులను కఠినంగా శిక్షించాలని డిసిసిఐ జగిత్యాల జిల్లా కో ఆర్డినేటర్ నల్ల శ్యామ్, జిల్లా మాల మహానాడు ఆఫ్ ఇండియా అధ్యక్షుడు చిత్తారి ప్రభాకర్ లు పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు తోట జగన్, యూత్ అధ్యక్షులు నర్ర రాజేందర్,చిలుమల గంగారాం, కొంద్రా గంగాధర్,మేడిపెల్లి మండలం మాల మహానాడు అధ్యక్షులు, దుబ్బాక రమేష్, బొల్లె గంగారాం, దొబ్బల వేణుగోపాల్, దాసరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కత్తిని చూపిస్తూ చంపేస్తానంటూ బెదిరించిన వ్యక్తిపై కేసు నమోదు.

**నిందితుడు అరెస్ట్.**

**ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవు.**

**ఆదిలాబాద్ ఒకటో పట్టణ సిఐ బి సునీల్ కుమార్.**




**ఆదిలాబాద్ జిల్లా ఏప్రిల్ 06 (రిపబ్లిక్ న్యూస్):-**
నిన్న రామ నవమి సందర్భంగా ఆదిలాబాద్ పట్టణంలో నిర్వహించిన భారీ ర్యాలీ లో ఆదిలాబాద్ ర్యాలీ లో చించేరివాడ సంబంధించిన వ్యక్తి తోట విగ్నేష్ %ం/శీ% గంగాధర్, కత్తిని చూపిస్తూ చంపేస్తానంటూ బెదిరించి నందున ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగిందని పట్టణ సీఐ బి సునీల్ కుమార్ తెలిపారు. కత్తులను చూపిస్తూ బెదిరించి చంపేస్తామంటూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా ఎలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిన్న శ్రీరామనవమి సందర్భంగా పట్టణంలో ఏర్పాటు చేసిన భారీ ర్యాలీలో నిందితుడు కత్తితో తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేశాడని అతనిపై ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో %జతీ.అశీ 153/2025 బ/ంవఒ 296(ఎ), 351 దీచీూ% తో కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రజలు ముఖ్యంగా యువకులు సంఘ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడకుండా ఉండాలని సూచించారు.

# అవును నేను కుక్కనే...

## కెసిఆర్కు విశ్వాసమైన కుక్కను

## కడియం వ్యాఖ్యలపై మండిపడ్డ పల్లా

జనగామ,**ఏప్రిల్ 06 (రిపబ్లిక్ న్యూస్):-** అవును నేను కుక్కనే.. నన్ను నమ్మిన కేసీఆర్కు విశ్వాసమైన కుక్కలా ఉంటానని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. అంతేకానీ ఒక పార్టీలో గెలిచి అధికారం కోసం మరో పార్టీలోకి దుంకే నీలాంటి గుంట నక్కను మాత్రం కాదని మాజీమంత్రి కడియం శ్రీహరికి స్పష్టంచేశారు. స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వ్యాఖ్యలపై జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కౌంటరిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ దయతో గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఓ గుంట నక్క.. తనను బొచ్చు కుక్క అని విమర్శిస్తోందని అన్నారు. అవును నేను కుక్కనే.. నన్ను నమ్మిన కేసీఆర్కు విశ్వాసమైన కుక్కలా ఉంటా.. కానీ ఒక పార్టీలో గెలిచి అధికారం కోసం మరో పార్టీలోకి దుంకే నీలాంటి గుంటనక్కను మాత్రం కాను అంటూ సె-టైర్ వేశారు. బీఆర్ఎస్ రజతోత్సవాల్లో భాగంగా ఈ నెల 27వ తేదీన ఎల్కతుర్తిలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో జనగామ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి.. మండల పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన మీద నమ్మకం ఉంచి తనను గెలిపించిన ప్రజలు, నాయకులను కాపాడుకునేందుకు కాపలా కుక్కలా పనిచేస్తానని తెలిపారు. అలవిగాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించడంలో, ప్రజల భూములను కాపాడటంలో రేసు కుక్కలా ఉండి పోరాడతానని పేర్కొన్నారు.

-----

# అసెంబ్లీలో పూలే విగ్రహం ఏర్పాటు

## నేడు ఇందిరాపార్క్ వద్ద కవిత దీక్ష

హైదరాబాద్,**ఏప్రిల్ 06 (రిపబ్లిక్ న్యూస్):-** అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేస్తూ వస్తున్నారు. ఈ మేరకు మంగళవారం నాడు ఇందిరాపార్క్ వద్ద దీక్ష చేపట్టనున్నారు. తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ సంస్థలు సంయుక్తంగా నిర్వహించనున్న ఈ దీక్ష ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో ఇందిరా పార్క్ వద్ద ఏర్పాట్లను సోమవారం నాడు తెలంగాణ జాగృతి నాయకులు నవీన్ ఆచారి, యూపీఎఫ్ కో కన్వీనర్ బొల్ల శివ శంకర్ పరిశీలించారు. బీసీల ఆత్మ బంధువు అయిన మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు- చేయాలని డిమాండ్ చేస్తూ చాలాకాలం నుంచి ఎమ్మెల్సీ కవిత పోరాటం చేస్తున్న విషయం విదితమే. పలు సార్లు ధర్నాలు, దీక్షలు నిర్వహించడమే కాకుండా విగ్రహ ఏర్పాటు- ఆవశ్యకతపై పలు జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ను రెండు సార్లు కలిసి వినతి పత్రాలు కూడా అందించారు. అయినప్పటికీ ప్రభుత్వంలో చలనం లేకపోవడంతో పోరాటాన్ని ఉధృతం చేశారు. విగ్రహ ఏర్పాటు-పై ఈ నెల 11న పూలే జయంతిలోగా స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కాగా, ఇందిరా పార్కు వద్ద ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం బొల్ల శివ శంకర్ విలేకరులతో మాట్లాడుతూ.. బీసీల విషయంలో ప్రభుత్వం చిన్న చూపు తగదని సూచించారు. బీసీల ఆరాధ్య దైవమైన పూలే విగ్రహాన్ని చట్టసభల ఆవరణలో ఏర్పాటు- చేసి గౌరవించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్ ను ప్రభుత్వం విస్మరిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నాయకత్వంలో పోరాటాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. బీసీల అంశాలు, సమస్యలపై అనేక జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలను నిర్వహించామని, వివిధ రూపాల్లో ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నామని వివరించారు. బీసీలను మోసం చేస్తూ సహించేదే లేదని హెచ్చరించారు. ఎమ్మెల్సీ కవిత దీక్షకు వేలాది మంది ప్రజలు, బీసీలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

# హిట్ కోసం అఖిల్ ఎదురుచూపు



టాలీవుడ్ స్టార్ కిడ్స్‌లో సరైన బ్రేక్ ఎదురుచూస్తున్న వారిలో టాప్‌లో ఉంటాడు అక్కినేని అఖిల్. వివి వినాయక్ డైరెక్షన్‌లో 'అఖిల్' సినిమాతో లీడ్ యాక్టర్‌గా డెబ్యూ ఇచ్చిన ఈ అక్కినేని యాక్టర్ ఆ తర్వాత బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసినప్పటికీ ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోయాడు. 2023లో వచ్చిన ఏజెంట్ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టడంతో ఈ సారి సరికొత్త ప్రయత్నంతో సక్సెస్ కొట్టాలనే కసితో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు అఖిల్. తాజాగా అఖిల్ 6 ప్రాజెక్ట్ అనౌన్స్‌మెంట్ లుక్ విడుదల చేశారు మేకర్స్. ప్రేమ కంటే హింసాత్మకమైన యుద్ధం మరొకటి లేదు.. అంటూ పిడికిల్ బిగించిన లుక్ ఒకటి రిలీజ్ చేశారు మేకర్స్. టైటిల్ గ్లింప్స్‌ను ఏప్రిల్ 8న విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. అఖిల్ చేతి మణికట్టుపై ఖడ్గంతో డిజైన్ చేసిన కడెంను చూడొచ్చు. అఖిల్ ఈ సారి ఏదో గట్టి ప్లాన్‌తోనే ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్టు తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. వినరో భాగ్యము విష్ణు కథ ఫేం మురళీ కిశోర్ అబ్బూరు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, అన్నపూర్ణ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఎస్ థమన్ సంగీతం అందిస్తున్న ఈ మూవీకి సంబంధించి పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడించనున్నారు మేకర్స్.

# బేబీ హీరోయిన్‌కు ఆఫర్లు

బేబీ సినిమాతో తెలుగు చిత్రపరిశ్రమలో స్టార్ డమ్ సంపాదించుకుంది హీరోయిన్ వైష్ణవి చైతన్య. దీంతో ఈ బ్యూటీకి తెలుగులో వరుస ఆఫర్స్ వచ్చాయి. ప్రస్తుతం సిద్ధు జొన్నలగడ్డ సరసన జాక్ చిత్రంలో నటిస్తుంది ఈ వయ్యారి. ఈ మూవీ ఏప్రిల్ 10న థియేటర్లలో విడుదలకానుంది. ఈ క్రమంలోనే జాక్ మూవీ ప్రమోషన్లలో భాగంగా సిద్ధు, వైష్ణవి ఫుల్ బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఇటీవల భీమవరంలోని విష్ణు కాలేజీలో నిర్వహించిన ఈవెంట్లో జాక్ చిత్రయూనిట్ సందడి చేసింది. ఈ కార్యక్రమంలో అక్కడి విద్యార్థులతో సిద్ధు, వైష్ణవి ఇంట్రాక్ట్ అయ్యారు. అక్కడి స్టూడెంట్స్ చేసిన అల్లరి, డ్యాన్సులు చూసి మురిసిపోయారు. ఈ క్రమంలోనే స్టేజ్ మీద వైష్ణవి మాట్లాడుతూ స్టూడెంట్ లైఫ్, కాలేజీ జీవితం గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. అదే సమయంలో భీమవరంలో అని మర్చిపోయి రాజమండ్రి అనేసింది. ప్రస్తుతం జాక్ సినిమా ప్రమోషన్లలో బిజీగా ఉంది హీరోయిన్ వైష్ణవి చైతన్య. కొన్ని రోజులుగా హీరో సిద్ధు జొన్నలగడ్డతో కలిసి పలు ఇంటర్వ్యూలు, ఈవెంట్లలో పాల్గొంటుంది. తాజాగా భీమవరంలో జరిగన ఈవెంట్లో పాల్గొన్న ఈ బ్యూటీ ఆ ఊరు పేరునే మర్చిపోయింది. దీంతో ఆమెకు హీరో సిద్ధు జొన్నలగడ్డ సాయం చేశారు.



# ఏజ్‌గ్యాప్‌పై కౌంటరిచ్చిన మాళవిక



మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ ప్రస్తుతం హృదయపూర్వం చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో మాళవిక మోహనన్ కథానాయికగా నటిస్తుంది. సత్యన్ అంతికాడ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం షూటింగ్ మొదటి షెడ్యూల్ పూర్తయినట్లు ప్రకటిస్తూ మాళవిక మోహనన్ ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్ పేజీలో ఒక పోస్ట్‌ను పంచుకున్నారు. దీంత ఆమె పోస్ట్ పై నెటిజన్స్ ట్రోల్స్ చేశారు. మోహన్‌లాల్, మాళవిక మధ్య వయస్సు వ్యత్యాసం గురించి కామెంట్స్ చేశారు. దీంతో తన గురించి వచ్చిన నెగిటివ్ కామెంట్స్ పై మాళవిక తీవ్రంగా స్పందించింది. "నువ్వు ఇలా మనుషులను ఎలా తూకం వేస్తావో తెలుసా?" అంటూ కౌంటరిచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరలవుతుంది. మాళవిక మోహనన్, నటుడు మోహన్ లాల్ తో కలిసి సినిమా సెట్స్ పై ఫోటోస్ పంచుకుంది. మోహన్‌లాల్ సర్ సత్యన్ సర్ వంటి ప్రముఖుల నుండి నేను చాలా నేర్చుకున్నాను. సినిమాలో వాళ్ళు మ్యాజిక్ చేసే విధానం నన్ను ఆకట్టుకుంది అంటూ రాసుకొచ్చింది. చాలా ప్రతిభావంతులైన వ్యక్తులతో కలిసి పనిచేశానని, తెక్కడిలోని అందమైన కొండలు, తేయాకు తోటలలో సంతోషంగా ఒక నెల గడిపానని తెలిపింది. ప్రస్తుతం మాళవిక మోహనన్ ప్రభాస్ సరసన రాజాసాబ్ చిత్రంలో నటిస్తుంది.

# బాలీవుడ్ లో తెలుగమ్మాయి

ఈ మధ్య కాలంలో బాలీవుడ్ లో సౌత్ భామలు కూడా సత్తా చాటుతోన్న సంగతి తెలిసిదే. స్థానిక భామల నుంచి పోటీ ని ఎదుర్కొని హిందీ పరిశ్రమలో గొప్ప అవకాశాలు అందుకుంటున్నారు. హిందీ మార్కెట్ స్టార్ భామలకు ఏ మాత్రం తీసిపోకుండా రప్పాడిస్తున్నారు. సమంత, రష్మికా మందన్నా, కీర్తి సురేష్ ఇప్పటికే లాంచ్ అయి కొన్ని సినిమాలు కూడా చేసారు. ఇటీవలే తెలుగు అమ్మాయి శ్రీలీల కూడా ఓ ప్రాజెక్ట్ కి సైన్ చేసింది. తాజాగా ఇదే వరుసలో మరో హైదరాబాద్ బ్యూటీ బాలీవుడ్ కి వెళ్తోంది. 'మల్లేశం'తో టాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చిన అనన్య నాగళ్ల గురించి పరిచయం అవసరం లేదు. ఇప్పటికే తెలుగులో కొన్ని సినిమాలు చేసింది. నటిగా తనకంటూ ఓ ఐడెంటిటీని సంపాదించుకుంది. ట్యాలెంటెడ్ బ్యూటీగా ఇండస్ట్రీలో రాణిస్తోంది. ఇంకా అమ్మడి ట్యాలెంట్ కి తగ్గ సరైన ఛాన్సులు పడలేదు. పడితే తానేంటో ప్రూవ్ చేసేది. అయితే అంతకంటే ముందే బాలీవుడ్ అమ్మడిని పిలిచింది. ఏక్తా ఫిలింస్ ఎంటర్ టైన్ మెంట్స్ సంస్థలోనే అవకాశం అందుకుంది. అనన్య ప్రధాన పాత్రలో రాకేష్ జగ్గి తెరకెక్కిస్తోన్న చిత్రమిది. ఇప్పటికే షూటింగ్ మొదలైంది. ఇందులో అనన్య గిరిజన యువతి పాత్ర పోషిస్తుంది. అంటే డీగ్లామర్ గా తెరపై కనిపించాల్సి ఉంటుంది. గిరిజన యువతి అంటే రవిక ధరించరు. కేవలం సెమీసారీలో కనిపించాల్సి ఉంటుంది. గిరిజన యువతి ఆహార్యంలో ముస్తాబవ్వాల్సి ఉంటుంది. ఇంతవరకూ అనన్యకి పూర్తి స్థాయిలో నటనకు ఆస్కారం ఉన్న పాత్రలు దక్కలేదు. స్టార్ హీరోల చిత్రాల్లో కనిపించినా ఇలా వచ్చి అలా వెళ్లిపోయే పాత్రలకే పరిమితమైంది. నటిగా సరైన కంటెంట్ ఉన్న చిత్రం పడలేదు. ఈ నేపథ్యంలో బాలీవుడ్ వచ్చిన అవకాశం గొప్పదే. నటిగా తనని తాను ఆవిష్కరించుకోవడానికి అవకావం ఉంది. కాకపోతే పాత్ర విషయంలో కాస్త తెగించి నటించాల్సి ఉంటుంది.



# విజయ్, రష్మిక ఒమన్‌లో ఎంజాయ్



గత కొద్ది రోజులుగా విజయ్ దేవరకొండ-రష్మికల రిలేషన్ షిప్ గురించి ఎన్నో వార్తలు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. కాని దానికి వారు సరైన క్లారిటీ ఇవ్వడం లేదు. ఓ రకంగా దోబూచులాడుతున్నారు. ఫెస్టివల్స్ ని కలిసే సెలబ్రేట్ చేసుకుంటున్నారు. వెకేషన్స్‌కి కలిసే వెళుతున్నారు. ఇద్దరిలో ఎవరి బర్త్ డే అయిన కూడా ఏదో వెకేషన్‌కి వెళ్లి అక్కడే కలిసి చేసుకుంటున్నారు. అయితే ఏప్రిల్ 5న రష్మిక బర్త్ డే కాగా, ఆమె తన బర్త్ డే సెలబ్రేషన్స్ కోసం ఒమన్ వెళ్లారు. అక్కడ దిగిన ఫోటోలు సోషల్ మీడియాలో షేర్ చేయగానే చాలా మంది 'విజయ్ దేవరకొండ ఎక్కడ?' అంటూ కామెంట్ చేశారు.అయితే విజయ్ దేవరకొండ తన సోషల్ మీడియాలో కొన్ని ఫొటోలు షేర్ చేయడంతో ఇద్దరు కలిసే ఉన్నారనే చర్చ మొదలైంది. విజయ్ దేవరకొండ అండ్ రష్మిక ఇద్దరు విడివిడిగా ఒమన్ వెళ్లినట్టు తెలుస్తుంది. రష్మిక కంటే ఒక్క రోజు ముందు ముంబై నుంచి విజయ్ దేవరకొండ ఒమన్‌కి బయలుదేరాడు. ఆ తర్వాత రోజు నేషనల్ క్రష్ రష్మిక వెళ్ళింది. ఇద్దరు ఒకే చోటకు వెళ్లారనే సంగతి ఆడియన్స్ అందరికీ అర్ధమవుతుంది. మొదట రష్మిక మందన్నా పంచుకున్న ఫొటోలలో ఆమె సముద్రపు ఒడ్డున బోట్‌లో విందు ఆరగిస్తుంది. ఆ తర్వాత విజయ్ దేవరకొండ సముద్ర తీరంలో గుర్రపు స్వారీ చేస్తున్న ఫోటోలను, నడుస్తున్న ఫోటోలను విడుదల చేశారు. అవి చూసాక ఇద్దరు ఒకే చోట ఉన్నారని నెటిజన్స్ భావిస్తున్నారు.

# ముంబాయిలో ఓదెల-2 హంగామా

నాగసాధువుగా తమన్నా భాటియా నటించిన సూపర్ నాచురల్ పాన్ ఇండియా థ్రిల్లర్ 'ఓదెల 2'. ఓటీటీ హిట్ 'ఓదెల రైల్వేస్టేషన్'కి ఇది సీక్వెల్. అశోక్‌తేజ దర్శకుడు. డి.మధు నిర్మాత. సంపత్ నంది దర్శకత్వ పర్యవేక్షణలో రూపొందిన ఈ చిత్రం ఈ నెల 17న విడుదల కానుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ని ఈ నెల 8న ముంబయ్‌లో జరిగే ఓ ఈవెంట్‌లో గ్రాండ్‌గా లాంచ్ చేయనున్నారు. ఈ విషయాన్ని ఆదివారం ఓ ప్రకటన ద్వారా మేకర్స్ తెలిపారు. 'ఈ సినిమా ప్రారంభోత్సవం కాశీలో చేశాం. టీజర్‌ను కుంభమేళాలో విడుదల చేశాం. ట్రైలర్‌ని ముంబయ్‌లో విడుదల చేయనున్నాం. తెలుగుతోపాటు హిందీ ట్రైలర్‌ని కూడా అదే వేదికపై విడుదల చేస్తాం. సినిమాపై అంచనాలు పెంచేలా ట్రైలర్ ఉంటుంది' అని మేకర్స్ తెలిపారు. హెబ్బా పటేల్, వశిష్ట ఎన్.సింహా కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రంలో యువ, నాగమహేశ్, వంశీ, గగన్ విహారీ, సురేందర్‌రెడ్డి ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: సౌందర్‌రాజన్.ఎస్, సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, నిర్మాణం: మధు క్రియేషన్స్, సంపత్‌నంది టీమ్ వర్క్స్.



# రామ్ చరణ్ 'పెద్ది' గ్లింప్స్ సెన్సేషన్ రికార్డు

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ 'పెద్ది' మూవీ ఫస్ట్ షాట్ సోషల్ మీడియాలో దూసుకెళ్తోంది. యూట్యూబ్‌లో 31 మిలియన్లకు పైగా వ్యూస్‌తో ప్రస్తుతం నంబర్ వన్‌గా ఉంది. ఈ క్రమంలో ఈ గ్లింప్స్ సరికొత్త రికార్డు నెలకొల్పింది. విడుదలైన 24 గంటల్లో అత్యధిక వ్యూస్ (31.15 మిలియన్లు) రాబట్టిన తెలుగు గ్లింప్స్‌గా నిలిచింది. అంతకుముందు ఈ రికార్డు జూనియర్ ఎన్‌టీఆర్ దేవర (26.17 మిలియన్లు) పేరిట ఉండగా... పెద్ది 18 గంటల్లోనే చెరిపేసింది. అయితే, దేవరకు 7 లక్షలకుపైగా లైక్స్ వస్తే... పెద్దికి మాత్రం 4 లక్షలకు పైగా వచ్చాయి. 'పెద్ది' షాట్ ఔట్ ఆఫ్ ది పార్క్ అంటూ సామాజిక మాధ్యమాల్లో మెగా అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. ఈ గ్లింప్స్ ఆఖర్లో చెర్రీ షాట్ ఆడిన సీన్ అదిరిపోయిందంటున్నారు.ఇక బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో చరణ్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తున్నారు. శివరాజ్ కుమార్, బాలీవుడ్ నటుడు దివ్యేందు, జగపతి బాబు తదితరులు ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. మైత్రి మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. వచ్చే ఏడాది మార్చి 27న చెర్రీ పుట్టినరోజున పెద్ది విడుదల కానుంది.



# విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో న్యాయం చేస్తాం

**పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 80 ఫిర్యాదులు**

**జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**







**నంద్యాల క్రైం, ఏప్రిల్ 7, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 80ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని వారు ప్రతి సోమవారం మీకు దగ్గరలోని పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్, డిఎస్పీ కార్యాలయాల్లో జరిగే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కార్యక్రమంలో ఫిర్యాదు చేయవచ్చని వాటిని కూడా పి.జి.ఆర్.ఎస్ ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు పాల్గొన్నారు.

# గ్రామ/వార్డు సచివాలయ ద్వారా చేపట్టిన సర్వే ప్రక్రియను వెంటనే పూర్తి చేయండి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




**నంద్యాల ప్రతినిధి, ఏప్రిల్, 07, రిపబ్లిక్ న్యూస్ :-**
గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా చేపట్టిన వర్క్ ఫ్రం హెూం మిస్సింగ్ ఎంప్లాయిస్, సిటిజన్స్ తదితర చేపట్టిన సర్వేలు వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఎంపిడిఓ, మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా సర్వే ప్రక్రియపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా చేపట్టిన వర్క్ ఫ్రం హెూం మిస్సింగ్ ఎంప్లాయిస్ డేటా సర్వేలపై పాలసీ విధానాన్ని రూపొందించాల్సి ఉంటుందని పెండింగ్లో ఉన్న సర్వేను వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. జిల్లాలో ఇంకా 1, 27,813 మంది వర్క్ ఫ్రం హెూం సంబంధించి పెండింగ్లో ఉందన్నారు. బేతంచెర్లలో 10 వేలు, నంద్యాల అర్బన్ లో 11,960 డోన్ లో 7,553 కొలిమిగుండ్లలో 6,981 కోయిలకుంట్లలో 5,684 ఆళ్లగడ్డ, జూపాడుబంగ్లా, నందికొట్కూరు, అవుకు, పాణ్యం, సిరివెళ్ల, బనగానపల్లి తదితర మండలాలలో 4 వేలకు మించి వర్క్ ఫ్రం హెూం ఎంప్లాయిస్ సర్వే పెండింగ్ ఉందని వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఇంకా ఎంప్లాయిస్, సిటిజన్స్ కు సంబంధించి 2,832 మంది పెండింగ్లో ఉందన్నారు. పెండింగ్ లో ఉన్న డేటాను వెంటనే పూర్తి చేసేలా డి ఎల్ డి ఓ లు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రోడ్ సేఫ్టీ పై ట్రాఫిక్ పోలీసులు, ఆర్టీసీ సిబ్బందితో అవగాహన



**నంద్యాల క్రైం, ఏప్రిల్ 7, (రిపబ్లిక్ న్యూస్):** కర్నూల్ రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ మార్గనిర్దేశనలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా సూచనలతో నంద్యాల ఏఎస్పీ జావలి సహకారంతో సోమవారం ఉదయం 6:00 గంటలకు నంద్యాల ఏపీఎస్ఆర్టీసీ డిపోలో ట్రాఫిక్ పోలీసు ఆర్టీసీ




సిబ్బందితో కలిసి రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లక్ష్యం ప్రజలకు రోడ్డు భద్రతా నిబంధనలు, ట్రాఫిక్ నియమాలు పాటించాల్సిన అవసరం గురించి తెలియజేయడం. ఈ కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ ఉల్లంఘనల వివరాలు, వాటి ప్రభావాలను చూపే పోస్టర్లు ఏపీఎస్ఆర్టీసీ బస్సులపై అతికించబడ్డాయి, తద్వారా ప్రయాణికులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సురక్షిత డ్రైవింగ్ అలవాట్లు, హెల్మెట్‌లు, సీట్ బెల్టులు ధరించడం, వాహనం నడుపుతున్నపుడు మొబైల్ ఫోన్ వాడకాన్ని నివారించడం, స్పీడ్ లిమిట్‌లను పాటించడం వంటి అంశాలపై దృష్టి పెట్టారు. ఈ బస్సులు జిల్లాలోని పలు గ్రామాల మీదుగా ప్రయాణించడంతో, ఈ సందేశం పెద్దఎత్తున ప్రజలకు చేరి అవగాహన పెరుగుతోందని పోలీసులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఫ్రెండ్ షిప్ కప్ క్రికెట్ విజేత గురు రాజా స్కూల్ సిబ్బంది జట్టు.

## బహుమతి ప్రదానం చేసిన డాక్టర్ రవి కృష్ణ

**-రన్నర్స్ కప్ అందుకున్న నంద్యాల లయన్స్ క్లబ్ బెస్ట్ బ్యాట్స్ మన్ షావలి,బెస్ట్ బౌలర్ చంద్రమౌళి**

**నంద్యాల ఏప్రిల్ 7 (రిపబ్లిక్ న్యూస్) :** నంద్యాల లయన్స్ క్లబ్, శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ స్టాఫ్ జట్టుకు మధ్య ఆదివారం రాత్రి ఫ్లడ్ లైట్స్ లో జరిగిన క్రికెట్ పోటీలలో గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ జట్టు విజేతగా నిలిచి ఫ్రెండ్ షిప్ కప్ ట్రోఫీ కైవసం చేసుకుంది. జట్టుకు 10 ఓవర్ల చొప్పున జరిగిన మూడు మ్యాచ్ లలో కూడా గురు రాజా జట్టు విజేతగా నిలవడం విశేషం. ప్రారంభ మ్యాచ్ లో 5 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి విజయానికి కావలసిన 66 పరుగులు సాధించి గురురాజా మ్యాచ్ గెలుచుకుంది. రెండో మ్యాచ్ లో లయన్స్ క్లబ్ 10 ఓవర్లలో 125 పరుగులు చేయగా గురురాజా 8 ఓవర్లలో విజయానికి కావలసిన పరుగులు సాధించింది. చివరి మ్యాచ్ లో మొదటి బ్యాటింగ్ చేసిన గురు రాజా 127 పరుగులు సాధించగా లయన్స్ క్లబ్



గురు రాజా స్కూల్ స్టాఫ్ జట్టు కెప్టెన్ షావలి రెడ్డి కి విజేత ట్రోఫీ అందిస్తున్న డాక్టర్ రవి కృష్ణ.

102 పరుగులు మాత్రమే చేయడంతో గురు రాజా జట్టు మూడో మ్యాచ్ 25 పరుగుల తేడాతో గెలుచుకుంది. టోర్నమెంట్ ముగిశాక జరిగిన బహుమతి ప్రధానోత్సవం లో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, నంద్యాల క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని విజేత గురు రాజా జట్టు షావలి రెడ్డి కి ఫ్రెండ్షిప్ కప్ ట్రోఫీ, రన్నర్స్ గా నిలిచిన లయన్స్ క్లబ్ కెప్టెన్ మనోహర రెడ్డికి రన్నర్స్ కప్ అందించి అభినందించారు. మూడు మ్యాచ్ లలో కలిపి 115 పరుగులు సాధించిన షావలి రెడ్డి బెస్ట్ బ్యాట్స్ మన్ గా, మూడు వికెట్లు సాధించి చక్కటి బౌలింగ్ ప్రదర్శన చేసిన చంద్రమౌళీశ్వర రెడ్డి బెస్ట్ బౌలర్ గా జ్ఞాపికలు అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ఈ విధమైన క్రీడా పోటీలు ఉల్లాసం కలిగించి వృత్తి, ఉద్యోగాలలో మరింత మెరుగ్గా రాణించటానికి దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో రెండు జట్ల సభ్యులు పాల్గొన్నారు.

# సియంఓ దరఖాస్తులను వెంటనే పరిష్కరించండి

**పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై ప్రజల అభిప్రాయాలు సేకరించండి**

**పిజిఆర్ఎస్ కు 220 దరఖాస్తులు -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల ప్రతినిధి, ఏప్రిల్ 07, రిపబ్లిక్ న్యూస్ :-**
ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులను వితిన్ ఎస్ఎల్ ఏ లోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ సీఎం ఓ కార్యాలయం నుండి వచ్చి పరిష్కరించిన దరఖాస్తుల ఎండార్స్మెంట్లు సంబంధిత ఫిర్యాదుదారులకు వెళ్లడం లేదని... దీంతో సంబంధిత ఫిర్యాదుదారుల అసంతృప్తి స్థాయిలో ఉన్నట్లు వెల్లడైందని ఈ మేరకు సంబంధిత ఎండార్స్మెంట్లు అర్జీదారులకు చేరే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదే రీతిలో ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులను వితిన్ ఎస్ఎల్ ఏ లోగా పరిష్కరించాలన్నారు. పరిష్కరించిన ఫిర్యాదుదారుల అభిప్రాయ సేకరణ 44 శాతమే పూర్తి అయిందని మిగిలిన అర్జీదారుల అభిప్రాయాలను సేకరించడంతోపాటు సెల్ఫీ ఫోటో, వీడియో క్లిప్పింగులను సంబంధిత యాప్ లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో రీఓపెన్ అయిన దరఖాస్తులు ఇంకా 40 పెండింగ్లో ఉన్నాయని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రీ ఓపెన్ అయిన టాప్ 10 అధికారుల జాబితా సీఎంవో






కార్యాలయం నుండి వచ్చిందని... ఈ మేరకు సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పాములపాడు, మిడుతూరు, పగిడ్యాల, దొర్నిపాడు ఆళ్లగడ్డ మండలాలలో ప్రజాభిప్రాయ సేకరణ తక్కువ శాతంలో నమోదయిందని సంబంధిత సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి అభిప్రాయాలు సేకరిస్తే సమస్యలు అర్థమవుతాయని కలెక్టర్ తెలిపారు. గ్రామ, పట్టణ ప్రాంతాలలో చెత్తకుప్పలు పేరుకపోతున్నాయని పంచాయతీ సెక్రటరీలు,ఈవోఆర్డీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పారిశుద్ధ్య చర్యలను ముమ్మరంగా చేపట్టాలన్నారు. రోడ్ల పక్కన ఉండే చెత్త కుప్పలను కాలిస్తే సంబంధిత పంచాయతీ సెక్రటరీలపై తీవ్ర కఠిన చర్యలు తప్పవన్నారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు.**

1) నందికొట్కూరు మండల వాస్తవ్యుడు కాటేపోగు చిన్న నారాయణ తనకు సర్వే నంబర్ 352 లో పొలం వుందని, అయితే సర్వే నంబర్ 353 అని తప్పుగా వచ్చిందని...సర్వే నంబర్ మార్పు చేసి ఇవ్వగలరని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.

2) నంద్యాల టెక్కె సుద్దలపేటకు చెందిన పదిరే సురేష్ కు ఇద్దరు కుమారులు, వారిలో చిన్న కుమారుడికి వినికిడి సమస్య కు ఉన్నందున ఆపరేషన్ చేయించాలని వైద్యులు తెలిపారని, అందుకు తగిన ఆర్థిక స్థోమత లేదనందున ఆపరేషన్ చేయించి, చెవిటి మిషన్ ఇప్పించి, పెన్షన్ మంజూరు చేయగలరని జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో 220 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# ప్రగతి పనులను వేగవంతం చేయండి.

**నగరపాలక అధికారుల సమీక్ష మంత్రి టీ.జీ. భరత్ -రహదారుల పనుల్లో జాప్యం చేయోద్దు**

**పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి -తాగునీటి సరఫరా మరింత మెరుగుపరచండి**

**కర్నూలు, ప్రతినిధి ఏప్రిల్ 0 7 (రిపబ్లిక్ న్యూస్)**
సోమవారం నగరంలో ప్రగతి పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టీ.జీ. భరత్ అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో మంత్రి, నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు, అన్ని విభాగాల అధికారులతో నగరాభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు సంబంధించి రహదారుల నిర్మాణ పనుల్లో జాప్యం చేయొద్దని పేర్కొన్నారు. రాజ్‌విహార్ సమీపంలో హంద్రీ ఒడ్డున బండ్ రోడ్డు, మెడికల్ కాలేజీ వద్ద మలుపు విస్తరణ, రెండోవ పోలీసు పటాలం నందు బైపాస్ రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పాతబస్టాండ్, ప్రభుత్వ ఆసుపత్రి, వినాయక ఘాట్ ప్రాంతాల్లో ట్రాఫిక్‌కి ఇబ్బంది కలిగిస్తూ, రహదారులను ఆక్రమించిన తోపుడు బండ్లను తొలగించాలని ఆదేశించారు. కిడ్స్ వరల్డ్ కూడలి అభివృద్ధి చేయాలని, స్కాడ వ్యవస్థ పటిష్టంగా నిర్వహించాలని, స్పీడ్ బ్రేకర్లకు వాహనదారులు గుర్తించేలా రంగులు వేయాలని సూచించారు. తాగునీటి సరఫరా రాత్రివేళల్లో



కాకుండా, సాధ్యమైనంత వరకు పగటిపూటే సరఫరా చేయాలని ఆదేశించారు. శివారు ప్రాంతాల్లో సైతం తాగునీటిని అందించాలని పేర్కొన్నారు. తాగునీటి సరఫరాపై ఫిర్యాదు రాకూడదని స్పష్టం చేశారు. పార్కుల అభివృద్ధికి ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. శంకుస్థాపనలు చేసిన రహదారులు, మురుగు కాలువలు, మరుగుదొడ్లు వంటి నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పూడికతీత పనులు మరింత వేగవంతం చేయాలని సూచించారు. దోమల సమస్య పరిష్కరించాలని, కుక్కల బెడద నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, 107 బహిరంగ మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. నగరంలో ప్రజా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని, మౌలిక వసతుల కల్పన పనులు వేగవంతంగా జరుగుతున్నాయని వెల్లడించారు. పారిశుద్ధ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించామని, తమ ఫ్యాక్టరీ నుండి హైపో ద్రావణం ఉచితంగా అందజేస్తున్నామని, వాటి ద్వారా దోమల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వేసవిలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా చూసుకుంటున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కే.విశ్వేశ్వర్ రెడ్డి, ఎస్ఈ రాజశేఖర్, సిటి ప్లానర్ ప్రదీప్, ఆర్ఓ జునైద్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, ఎంఈలు శేషసాయి, సత్యనారాయణ, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, సూపరింటెండెంట్లు రామక్రిష్ణ, స్వర్ణలత, మంజూర్ బాష, వెటర్నరీ డాక్టర్ మల్దన్న, తదితరులు పాల్గొన్నారు.

# 2023-24 ఆర్థిక సంవత్సరంలో బీజేపీకి రూ. 2,243 కోట్ల విరాళాలు: ఏడీఆర్

**ఏప్రిల్ 0 7 (రిపబ్లిక్ న్యూస్)**
2023-24 ఆర్థిక సంవత్సరానికి భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రూ. 2,243 కోట్ల విరాళాలు స్వీకరించింది. అసోసియేటెడ్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) జాతీయ పార్టీలు ఆ ఆర్థిక సంవత్సరంలో పొందిన విరాళాల వివరాలను విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ అత్యధిక విరాళాలు పొందిన




పార్టీగా నిలిచింది.అన్ని జాతీయ పార్టీలకు కలిపి మొత్తం రూ. 2,544.28 కోట్ల విరాళాలు అందాయి. అంతకు ముందు ఆర్థిక సంవత్సరంలో ఈ మొత్తం రూ. 12,547 కోట్లుగా నమోదైంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన విరాళాలలో బీజేపీ వాటా 88 శాతంగా ఉంది. రూ. 281 కోట్ల విరాళాలతో కాంగ్రెస్ పార్టీ రెండో స్థానంలో ఉంది. ఆ తర్వాత ఆమ్ ఆద్మీ పార్టీ, సీపీఎం, నేషనల్ పీపుల్స్ పార్టీలు ఉన్నాయి. తమకు ఎలాంటి విరాళాలు అందలేదని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) ప్రకటించింది.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com